17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
02 మంగళవారం, జులై 2024 పేజీలు: 08

# పండుగలా పింఛన్లు పంపిణీ

## పులివెందుల ఇన్‌చార్జ్ రవీంద్రారెడ్డి



తొండూరు మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా నేడే పింఛన్ల పంపిణీ పండుగలాగా అట్టహాసంగా ప్రారం భమైంది ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇంటి దగ్గరకి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రారెడ్డి (బీటెక్ రవి) స్థానిక తొండూరు గ్రామంలో ప్రారంభించారు ఈ మేరకు రజక కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి పెంచిన పింఛన్ బకాయిలతో కలిపి రూ,7 వేలను స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు కార్యక్రమంలో తొండూరు మండల టిడిపి ఇన్చార్జి వెన్నపూస శివమోహన్ రెడ్డి శివకంచి రెడ్డి నారాయణ రెడ్డి రమణారెడ్డి జగన్మోహన్ రెడ్డి రవి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంపు చంద్రబాబుతోనే సాధ్యం

## ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చెన్నూరు మేజర్‌న్యూస్ : వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు పింఛన్లు పెంపు చేసింది టీడీపీ ప్రభుత్వమేనని అది ఒక చంద్ర బాబుతోనే సాధ్యమని కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామా జిక పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి చెన్నూరుకు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు, అభిమానులు బాణసంచా కాల్చి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు.తహసీల్దార్ కార్యాల యం వద్ద నుండి పింఛనుదారుల ఇంటి ఇంటికి వరకు వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. సీయం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు 7 వేల రూపాయలు అందిస్తున్నారన్నారు.ప్రతి ఒక్కరి కళ్లలో ఇవాళ ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే అన్నారు.35 రూపాయల నుంచి 4000 వరకు పింఛన్లు పెంచుకుంటూ వెళ్ళింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు.గత ప్రభుత్వం 1000 రూపాయలు పెంపుకు నాలుగు సంవత్సరాల పట్టిందని ఆలా కాకుండా చంద్రబాబు నాయుడు హయాంలో ఒకే సారి వికలాంగులకు 3000,వృద్ధులు, వితంతువులకు 1000 పెంచిన ఘనత టీడీపీదే అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.విజయ భాస్కర్ రెడ్డి,ఐ.శివారెడ్డి, జి.మల్లికార్జున్ రెడ్డి, బుజ్జన్న, లేబాకు శివారెడ్డి, షబ్బీర్,రామకోటి రెడ్డి,డీసీఎంఎస్ ప్రతాప్ రెడ్డి,రాణా ప్రతాప్ రెడ్డి,ఆవుల బసిరెడ్డి,ఆకుల ప్రసాద్ బాబు, ఆకుల చలపతి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి,అల్లాడు రాజశేఖర్ రెడ్డి,కుంచం రామకృష్ణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీలక్ష్మి,వేణుగోపాల్ రెడ్డి,ఆటో బాబు,పిచ్చయ్య,లక్ష్మీకర్ రెడ్డి,పర్వత రెడ్డి,వేల్పుల సుబ్రహ్మ ణ్యం, చాణిక్య, మణికంఠ, గాడి భాస్కర్, మంజూరు అహ్మద్, భవాని ఆచారి, రాంప్రసాద్, చిన్నయ్య, చెన్నయ్య,కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# పింఛన్ల పండుగ...



**రూ.4 వేల పెంపుపై సర్వత్ర హర్షం**
**వృద్ధాప్య వితంతువులకు రు.7000**
**పాక్షిక దివ్యాంగులకు రు.6000**
**పూర్తి వికలాంగులకు రు.15000**
**కిడ్నీ బాధితులకు రు.10000**
**ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**
**సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ**

రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా సమాజిక భద్రత పెన్షన్ పెంపు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఎన్టీఆర్ భరోసా పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రూ. 4 వేలు చొప్పున పింఛన్లు సోమవారం నుంచి సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేశారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు రూ. 7వేలు, పాక్షిక దివ్యాంగులకు రూ. 6వేలు, పూర్తి వికలాంగులకు రూ. 15వేలు, కిడ్నీ బాధితులకు రూ. 10వేల చొప్పున రాయచోటి మున్సిపల్ పరిధిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో సచివాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని హర్షిస్తూ పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను స్వయంగా పంపిణీ చేసిన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్:**

సోమవారం అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో లబ్ధిదారుల ఇంటి వద్ద జరుగుతున్న రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పింఛను దారులు ఎంతమంది, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు, రసీదు తీసుకుంటున్నారా, పంపిణీలో లబ్ధిదారులు ఐరీష్ లేదా వేలిముద్రలు బాగా పడుతు న్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచిన పింఛన్ తో కలిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు సంతోషంగా పేర్కొంటూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని జ్యోతికి వితంతు పెన్షన్, విశ్వనాథ్ కు వృద్యాప్య పింఛను కింద రూ. 7వేలు చొప్పున లబ్ధిదారులకు కలెక్టర్ స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఇకపై ప్రతినెల 4000 పింఛన్లు అందజేస్తారని, ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని 4 లో

# కూటమి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన తొలి పెన్షన్ పథకం విజయవంతం - నల్లారి



పీలేరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాపీలేరు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కూట మి పార్టీల లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి, కలకడ,గుర్రం కొండ, వాల్మీకి పురం, కె.వి.పల్లి, పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉదయం ఆరు గంటల నుండి సుడిగాలి పర్యటన చేసి గ్రామ, వార్డు, సచివాల య,క్షేత్ర స్థాయి సిబ్బందితో వృద్దులు,వితంతువులు, వంటరి మహిళలు, దివ్యాంగులకు పండుగ వాతావరణంలో పెన్షన్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడం, పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.సామాజిక పెన్షన్ ప్రదాత, ప్రజా సంక్షేమ పథకాల రారాజు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ పేరు ప్రతిపాదించి "ఎన్టీఆర్ భరోసా" పథకంతో అందజేయడం జరిగిందని అన్నారు. వృద్దులు, వితంతువులు, వంటరి మహిళలు,ట్రాన్స్ జెండర్, డప్పు కళా కారులకు మూడువేలు ఇస్తున్న పెన్షన్ నాలుగు వేలు,మూడు నెలల బకాయిలతోపాటు ఏడు వేలు అందిస్తూ, దివ్యాంగులకు మూడు వేలు ఇస్తున్న పెన్షన్ ఆరు వేలు,తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి 5వేల నుండి 15 వేలు,కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకొన్న వారికి 5వేల నుండి 10 వేలకు పెంచి ఇవ్వడం జరిగిందని అన్నారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే మీకు మంచి చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. పీలేరు నియోజకవర్గ పరిధిలో 42,6,20 మంది లబ్ధిదారులు ఉండగా, 28,75, 15, 500 రూపాయలు అందజేయడం జరిగుతుందని శాసన సభ్యులు 4లో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చేస్తాం ..

## పండుగ వాతావరణంలో చంద్రన్న పెన్షన్ల పంపిణీ

## జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : సార్వ త్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, వికలాంగులకు జూలై 1వ తేదీన ప్రతి ఇంటికి రూ.7,000 పెన్షన్లు అందజే స్తున్నామని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను నెలకు రూ.1000 చొప్పున పెంచి జూలై నెల రూ.4000 మొత్తం కలిపి రూ.7000 పెన్షన్ అంద జేస్తు న్నామని తెలిపారు. సోమవారం జమ్మల మడుగు పట్టణంలోని 9,10 వార్డుల సచివా లయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన పెన్షన్ల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలయ్యే అన్నిరకాలసంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా పటిష్ట చర్యలు 8లో

# రూపానంద రెడ్డి ఫ్లెక్సీలు చింపిన గుర్తు తెలియని వ్యక్తులు



పెనగలూరు, మేజర్ న్యూస్ ఓబిలి గ్రామపంచాయతీ రాజంపేట మెయిన్ రోడ్డుకి సమీపాన రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి వారి కుటుంబీకుల ఫ్లెక్సీలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలతో సహా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రంశెట్టి హరితోపాటు మరికొందరు గ్రామస్తుల ఫోటోలను వేసిన ఫ్లెక్సీలను సైతం కొందరు ఆకతాయిలు అర్ధ రాత్రి ఎవరూ లేని సమయంలో ఫ్లెక్సీలను చించి వాటిని అక్కడ లేకుండా దొంగలించి తీసుకొని వెళ్ళిపోయారు. గత వైసీపీ ప్రభుత్వంలో మండల వ్యాప్తంగా జనసేన పార్టీ ఫ్లెక్సీలను ఎర్రంశెట్టి హరి గోబ్బురు హరి ఇరువురి ఆధ్వర్యంలో వేయించగా వాటిని వైసిపి అనుచరులు కొందరు చించివేసి మేమే చించామంటూ హల్చల్ చేశారు. అప్పటి సమయంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర స్పందించి దీనిపై పెద్దగా విమర్శించి పోలీసులతో వాగ్వాదం జరిపారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్య క్షుడు ఎర్రం శెట్టి హరి మాట్లాడుతూ ఇప్పుడు ఏర్పడిన నూతన కూటమి ప్రభు త్వం నాయకుల పై కుళ్ళు కుతంత్రాలతో వారిని ఏమీ అనలేక చేయలేక వైసీపీ దుండగులు ఇటువంటి నీచమైన బుద్ధి వైఖరితో కలిగి వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వారిని హెచ్చరించడం జరిగినది. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు ఇలాగే కొనసాగిస్తే మా సహనాన్ని పరీక్షిస్తే వారికే చెడు ఎదురవుతుందని గట్టిగా చెప్పడం జరిగినది.

# కరెంటు మీటర్లకు ఎన్‌ఓసి విధానం తీసేయండి



బద్వేలు మేజర్ న్యూస్: గత ఆర్డీవో ఆకుల వెంకట రమణ ప్రత్యేక చట్టంతో పేద ప్రజల విలవిల కడప జిల్లా బద్వేలులో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సొంత ఇంటికి కరెంటు మీటర్లు కావాలంటే గత ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆయన ప్రత్యేక చట్టం ద్వారా పేద ప్రజలు ఇబ్బందిలకు గురయ్యారని బద్వేలు దళిత ప్రజా సంఘాలు వాపోయారు పేద బడుగు బలహీన వర్గాల వారికి సొంత ఇంటికి మీటర్లు కావాలంటే ఎన్ఓసి సిస్టమును రద్దు చేయాలని సోమవారం నాడు బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి దళిత సంఘాల తరఫున ఆయనకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆన్లైన్ ద్వారా చలానా కట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఇస్తే వారు పరిశీలించి మీటర్లు ఇచ్చే వారిని దానిని తుంగలో తొక్కి గతంలో ఆర్డీవోగా పనిచేసిన ఆకుల వెంకట రమణ ఆయన ప్రత్యేక చట్టం ద్వారా పేద ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని వారన్నారు. ఈ ఎన్వోసీ విధానం వలన లంచాలు ఇచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటువంటి విధానం వల్ల పేద బడుగు బలహీన వర్గాల వారు దాదాపు 40 వేల రూపా యలు నష్టపోవడం జరుగుతుందని అది స్వయంగా మేము పరిశీలించడం జరిగిందని రాష్ట్రంలో ఎక్కడా లేని ఎన్ఓసి చట్టాన్ని బద్వేలు మున్సిపాలిటీలో అమలు చేయడం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అన్యాయం చేయడ మేనని ఈ విషయంలో కొత్తగా వచ్చిన ఆర్డీవో పరిశీలించి ఎన్ఓసి విధానాన్ని రద్దుచేసి ఆన్లైన్ పేమెంట్ ద్వారా కొత్త మీటర్లు ఇచ్చి బద్వేలు ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య ఎంఆర్పిపి జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి శిఖామణి, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవ, బాలయ్య పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్ పంపిణీ ప్రారంభం



వేంపల్లె మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ సోమవారం టిడిపి నాయ కులు ప్రారంభించారు. స్థానిక ప్రియా తోటలో వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు టిడిపి మండల పరిశీలకుడు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు. ఇచ్చిన హామీ మేరకు జులై 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ప్రారంభించినట్లు అజ్జుగట్టు రఘునాథ్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సంపతి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, జయరామిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, జయచంద్రారెడ్డి, శేషా రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, అల్లాబకష్, జబివుల్లా, వేమాకుమార్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



బద్వేలు మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను స్థానిక , మండల నాయకులతో కలసి టిడిపి సోమవారం పంపిణీ చేశారు బద్వేలు మున్సిపాలిటీ పరిధి లోని 35 వార్డులలో పింఛన్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్య నారాయణరెడ్డి బద్వేలు మున్సి పాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు నెలలక్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు టిడిపి కూటమి పెద్దలు ఇచ్చిన వాగ్దానం మేరకు మాట తప్పకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలో గత ప్రభుత్వం ఇచ్చిన 3వేల రూపాయలకు అదనంగా ప్రతినెల 1000 పెంచి జూలై నెలలో 7 వేల రూపాయల ప్రకారం ఇస్తామని చెప్పి నిలబెట్టుకున్న ఘనత సిఎం చంద్రబాబుకె దక్కిందన్నారు. ఎన్నికల మెనిపెస్టోలో కనపర్చిన ప్రతి అంశాన్ని అంచెలంచెలుగా అమలు పరచి ప్రజలు మెచ్చిన ప్రభుత్వంగా చంద్రబాబు ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయనన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మహబూబ్ బాషా (బిగ్ బాస్) లాయర్ ప్రసాద్ కె.రవి కె. రామకృష్ణ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతో వృద్ధులకు పెద్దపీట



లక్కి రెడ్డిపల్లి, మేజర్ న్యూస్ తెలుగుదేశం ప్రభుత్వంలోని వృద్ధులు వితంతువలు వికలాంగులకు పెద్దపీట వేశారని మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ టిడిపి మండల అధ్యక్షుడు జయరా యువ నాయకుడు ధర్మరాజు మాజీ ఎంపీటీసీ మదన్మోహన్ మండల నాయకుడు ఆరిపుల్ల పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెంచిన కార్యక్రమం సోమవారం ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిగా 1983లో స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు అధికారంలో రాగానే పెన్షన్ విధానం వృద్ధులకు 300రూపాయలతో మొదలుపెట్టి తర్వాత రూ. 2వేలు ప్రస్తుతం ఉన్న రూ. 3వేల రూపాయల పింఛన్‌కు 1000 రూపాయలు పెంచి మొత్తం జూలైలో రూ. 7వేలు ఇచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, నాయకులు ముస్తాక్ మసూద్, జై చంద్రా రెడ్డి, శ్రీరాములు ,మల్లికార్జున గౌడ్, రవీంద్ర, కాంట్రాక్టు వెంకటరామ రాజు, రవి , ఓబులేసు, వికలాంగుల సంఘం నాయకుడు వెంకటరామరాజు, నసీరుద్దీన్ ,అమీర్ గ్రామ నాయకులు మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు

# చంద్రబాబు వచ్చాడు... సంక్షేమం అందుకోండి



వల్లూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని కోట్లూరు పంచాయతీ బీచువారిపల్లి గ్రామంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశానుసారంగా ప్రతి ఇంటికి వెళ్లి అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించిన కడప పార్లమెంట్ బీసీ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ సంక్షేమదాత ప్రజానేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయగలరని నమ్మి ఓటేశారు నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీకు నేనున్నానంటూ ధైర్యమే ఉదాహరణకు ప్రభుత్వం ఏరపాటై నెల తిరగక ముందే ఇంటింటికి వెళ్లి 3000 పెన్షన్ 4000 చేయడం, మూడు నెలలు పెన్షన్ చెప్పిన మాట ప్రకారం 7000 ఇవ్వడం, వికలాంగులకు 3000 నుంచి 6000 పెంచి ఇవ్వడం చంద్రబాబు ఘనత అన్నారు. కార్యక్రమంలో డీలర్ రామకృష్ణ యాదవ్, సుబ్బారెడ్డి, ఓబులేసు యాదవ్, కూన లక్ష్మి రెడ్డి, భాస్కర్, శివయ్య, నాగేంద్ర, ఉట్టి సుబ్రహ్మణ్యం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వ తాతకు మాట ఇచ్చాడు

### శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : అవ్వ తాతకు వికలాంగులకు ఆరోజు మాట చెప్పాడు మాట ఇస్తే తప్పక నెరవేస్తారని ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ పంపించాడు చంద్రబాబు నాయుడుని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, సోమవారం కమలాపురం మండలంలోని అన్ని పంచాయతీలలో టిడిపి నాయకులు పట్టణంలోనీ ఇంది రమ్మ కాలనీలో అవ్వ, తాతలకు, వికలాంగులకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయం సిబ్బంది తో కలసి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పంపిణీ చేశారు. అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడాలని అందరూ సుఖశాంతు లతో ఉండాలని చంద్రబాబు నాయుడు పించను పెంచడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాదర్బాషా, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి బోయిల శంకర్ రెడ్డి ఎన్టీఆర్ రమణ చినసుబ్బారెడ్డి దాది రామయ్య చెన్న కృష్ణారెడ్డి న్యాయవాది రవీంద్ర ప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి నబీ రసూల్ రెడ్డి కరీం రామకృష్ణారెడ్డి పుల్లారెడ్డి బీసీ కృష్ణయ్య సుబ్బారావ్ నాగేంద్రరెడ్డి ప్రసాద్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# హామీ ఇచ్చాడు అమలు చేశాడు



కురబలకోట,మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేశాడని మండల టిడిపి యువ నాయకుడు తోట అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని అంగల్లు నందు అధికారులతో కలిసి పెన్షన్ లబ్ధిదారులతో కలసి ఏడు వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా తోటఅశోక్ మాట్లాడుతూ మూడు నెలలకు వేయి రూపాయల చొప్పున మూడు వేలు, చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు వేలతో కలిపి ఏడువేల రూపాయలను లబ్ధిదా రులకు అందించడం జరిగిందన్నారు. పెన్షన్ డబ్బులు పొందిన లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లి విరుస్తున్నా యనారు. ఈ ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలకు చంద్రన్న పాలనతో సుపరిపాలన అందించడం ఖాయమని ఆయన అన్నారు. రాక్షసపాలన కనుమరుగు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు. ఆయనతో పాటు టెన్షన్ డబ్బులు అందించిన వారిలో టిడిపికార్యకర్తలు లక్ష్మణ ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పేర్కొన్నారు. సోమవారం రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచా యతీలోని జ్యోతికాలనీ, యానాదిసెంటర్, హరిజనవాడ., గంగరాజుపోడు గ్రామంలో, వి.పి.ఆర్. కండ్రిగ గ్రామ పంచాయతీలో పెద్దరాసపల్లి, తాడే వారిపల్లి, అయ్యవారిపల్లి అరుంధతివాడ, వెంకటరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని అరుంధతివాడ, రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మాపురం ఇంకా పలు గ్రామాల్లో అధికారులు, సర్పంచ్‌లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్‌ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారుడుని శాలువా పూలమాలతో సత్కరించి పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ

మైలవరం మేజర్ న్యూస్ మండల పరిధిలోని వద్దిరాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం ఉదయం 6 గంటల కు ప్రారంభమైంది. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ. 7,000 పింఛన్ మొత్తాన్ని అర్హులకు అందించారు. సామాజిక భద్రతా పెన్షన్ పెంపు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. లబ్ధిదారులు ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ స్థానిక తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు అందజేశారు. కార్యక్రమంలో సచి వాలయ సిబ్బంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సిద్ధవటం మేజర్ న్యూస్ మండలంలోని 123వార్డ్ మాధవరం గ్రామ పంచాయతీ లో, పలు గ్రామాలలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగుతమ్ముళ్లు గ్రామ పంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమి నేతల పండుగ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు కార్యక్రమంలో గ్రామపంచా యతీ సిబ్బంది విఆర్వో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటా...



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి... సలహా సూచ నల మేరకు కలసపాడు మండ లంలోని హృదయ పేట గ్రామంలో వృద్ధులకు, వితం తువులకు, వికలాంగులకు, సచివాలయ సిబ్బందితో గ్రామ, మండల టిడిపి పెద్దల సహాయ సహకారాలతో తెలుగుదేశం పార్టీ నాయకుడు దివంగత సగిలి డేవిడ్ కుమారుడు సగిలి బాలుడు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పెన్షన్ పథకంలో పాల్గొని వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ హృదయ పేట గ్రామాన్ని సంక్షేమ, అభివృద్ధి పథంలో ముందుకు నడి పిస్తూ పెద్దల సలహాల మేరకు, సూచనలకు అనుగుణంగా, పేదలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకుడు విజయ్ భాస్కర్, పసుపుల రవికుమార్, విలియం, జోజి, శాంతయ్య పాల్గొన్నారు.

# మనసున్న మారాజు చంద్రబాబు

## పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో నిరుపేదలకు పింఛన్ పథకం ద్వారా 7000 రూపాయ లను అందజేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని రైల్వే కోడూరు టిడిపి నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరులోని ఆయన కార్యాల యంలో పింఛన్ సందర్భంగా అభిమానులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో అమలు చేయడానికి సకల విధాల పని చేయడంలో నారా చంద్రబాబు నాయు డుకు సాటి లేరని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సురక్ష పాలన అనే పదాలకు నిదర్శనం చంద్రబాబున ఆని అన్నారు. రైల్వే కోడూరులో వృద్ధులు పింఛన్ తీసుకున్న సందర్భంలో చంద్రబాబును అభిమానంతో వృద్ధులు ప్రశంసిస్తున్నారని ఇవన్నీ చంద్రబాబుకు ఆశీర్వచనాలని అన్నారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఆర్థిక బడ్జెట్ సక్రమంగా లేకపోయినా సంపదను సృష్టించి ప్రజలకు సేవ చేయడంలో చంద్రబాబు మొదటి వారని ఆయన చేస్తున్న పరిపాలన రాష్ట్ర ప్రజలకు సుభిక్షమని ఆయన ప్రతినిత్యం సుఖసంతో షాలతో వర్ధిల్లాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని వేడుకున్నట్లు పంతగాని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో కూటమి నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మదన పల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా ఆదేశాల మేరకు సోమ వారం మదనపల్లె పట్టణం 30వ వార్డు ప్రశాంత నగర్, నీరుగట్టువారి పాత పల్లె, మాస్టర్ మైండ్ స్కూల్, సిద్దార్థ కాలేజ్ ప్రాంతాలలో కూటమి నాయకులు ఎన్టీఆర్ భరోసా పించన్ పంపిణీ చేశారు.మదనపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గురప్ప నాయుడు, జనసేన పార్టీ నాయకు రాలు అనిత, దారం హరిప్రసాద్ ముఖ్యఅతిథులుగా,మాజీ జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దుబ్బిగాళ్ళ భాస్కర్,వార్డు నాయకులు కూర్పల్లి మస్తాన్, చెన్నారెడ్డి, ప్రవీణ్ రాయల్, నౌజియాబేగం, సత్తారఖాన్, సచివాలయ సిబ్బంది అభిషేక్, రమేష్, ప్రసన్న, అనూష, జయ, సుజాత, మానస పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, ఒకే మాసంలో రూ.7 వేలు పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నార న్నారని కొనియాడారు.

# అవ్వతాతల ముఖాల్లో చిరునవ్వు : సర్పంచ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే జులై నెల 1వ తేదీన ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయిం చడంతో అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాయని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. పోరుమామిళ్ళ పట్టణంలోని బలిజకోట, మూల వీధి, తంబాబావి వీధి, ఉద్ది కట్ట వీధి, కాపువీధి, రామయ్య పల్లె, రాఘ వేంద్రనగర్, బెస్తవీధి, చిదానంద నగర్‌లలో ఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వ ములో రాష్ట్ర వ్యాప్తముగా పిం ఛన్లు పెంచి లబ్దిదారుల ముఖంలో చిరునవ్వు చూశారని అన్నారు. కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు లేట్ మిషన్ షరీఫ్, సీతా వెంకటసుబ్బయ్య, మండల తెలుగుయువత అధ్య క్షుడు సీత బాలాజీ, మహబూబ్ భాష, లక్ష్మణ్‌రావు, కృష్ణ, పటాన్, కరిముల్లా, రాముడు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు ఉత్సవాలు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పెద్ద కుడాల గ్రామంలో పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, లింగాల మండల నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి లింగాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం సచివాలయ సిబ్బందితో కలిసి పెద్దమల్లు రాఘవరెడ్డి, పెద్దమ్మలు చిన్న వెంకటరెడ్డి, పెద్దమల్లు రవీంద్రారెడ్డి కలసి ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతలకు 3000 రూపాయల నుండి 4000 రూపాయలతో పాటు ఏప్రిల్, మే, జూన్, అదనంగా మరో మూడు వేలు కలిపి 7000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు పింఛన్ల కార్యక్రమం ప్రారంభించారు.

# టిడిపి సుపరిపాలన ప్రభుత్వం ప్రారంభం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని స్థానిక బేతేల్ చర్చ్ ఏరియా నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ భాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీంవల్లి, రాష్ట్ర టిఎన్‌టియూసి అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట ఇచ్చి నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజలు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, తెల్లవారుజామున నుండి సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛన్దారులకు అందించడం చరిత్రాత్మకమని కనీవినీ ఎరుగని రీతిలో కన్నుల పండుగల పింఛన్ పంపిణీ జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించడం ఒక వరం



సుండుపల్లి మేజర్ న్యూస్ భారతదేశంలో తొలిసారిగా పెన్షన్ కార్య క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పాల్గొని పెన్షన్లు అందించడమే కాకుండా టిడిపి నాయకుల చేత అవ్వ తాతల కు వికలాంగులకు, వితంతువులకు, ఇంటి ముంగిట పింఛన్ అందించమని చెప్పడం ఆ పెన్షన్ ను అవ్వ తాతలకు అందించడం మాకు వరం లాంటిదని పొలిమేరపల్లి గ్రామపంచాయతీ టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి అన్నారు. పొలిమేరపల్లి గ్రామపంచాయతీలో 303 మందికి గాను 2105500 రూపాయలు రాగా జులై ఒకటవ తేదీన 242 మంది పెన్షన్ దారులకు 16,69,500 నేరుగా ఇంటికి గుమ్మం వద్దకు వెళ్లి అవ్వ తాతలకు వితం తువులకు వికలాంగులకు 7వేల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందించడం ఎంతో అనుభూతినిచ్చిందని, స్వయంగా అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వు చూడడం అదృష్టంగా భావిస్తున్నామని, సంక్షేమం అంటే ఇదేనేమో అన్నారు. కార్యక్రమంలో మురళి,బీజేపీ వెంకట్రామరాజు, మహేశ్వరరాజు, రంగారెడ్డి, గిరి, వెంకటరామరాజు (లడ్డు), జనార్దన్ రాజు, షావుకారి వెం కటరామరాజు, హనీఫ్, హబీబ్, సురేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## ఎస్సై మహమ్మద్ అబ్దుల్ జాహీర్



నందలూరు మేజర్ న్యూస్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మహమ్మద్‌అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్, పోలీస్‌శాఖ సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మారిన చట్టాల పట్ల విద్యా ర్థులు అవగాహన కలిగి ఉంటే నేరాలను అరికట్టడం సులువు అవుతుంది అన్నారు. న్యాయవ్యవస్థలో మార్పుల ద్వారా ఐపిసి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఇండియన్ ఎవిడెన్స్ స్థానంలో కొత్తగా వచ్చిన చట్టాలు ఈ రోజు నుండి అమలులో వుంటాయని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ఆన్లైన్‌లో సమన్లు, ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ మోడ్‌లో నమోదు వల్ల చట్టాలు బాగా అమలు అవుతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్‌పివో. డా.నీలవేణి భారతీయ న్యాయ సంహిత, నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అభినియం గురించి విపులీకరించారు. ఎన్ ఎస్. ఎస్ కార్యకర్తలు ఈ చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అవగాహన కలిగించాలనీ సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా బచ్చు జయ భాస్కరరావుకు సన్మానం



నందలూరు మేజర్ న్యూస్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు రైల్వే మెడికల్ ఆఫీసర్ బచ్చు జయ భాస్కర రావుని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య వృత్తి ద్వారా చేసే సేవ భగవంతునికి చేసే సేవవంటిది అని, ఆపదలో ఉన్న రోగు లకు ధైర్యాన్ని ఇచ్చి, వైద్య చికిత్స అనంతరం వారి కళ్ళల్లో వచ్చిన ఆనందాన్ని మించిన తృప్తి మరొకటి ఉండదని ఈ సందర్భంగా వక్తలు తెలియజేశారు. తదుపరి తనను సత్కరించిన లయన్స్ వాకర్స్ క్లబ్ ప్రతినిధు లకు డాక్టర్ జయ భాస్కర్ రావు ధన్యవాదాలు తెలియజేస్తూ... స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా మండలంలో జరుగుతున్న సేవా కార్యక్రమంలో నన్ను కూడా భాగస్వామ్యం చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేసి ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లయన్ కుర్రా మణియాదవ్, మోడ పోతుల రాము, కానకుర్తి వెంకటయ్య, శ్యామనబోయిన గురుప్రసాద్, గాడి సునీల్‌రెడ్డి, గంధం గంగా ధర్, ఆనాల మధు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పురపాలక సంఘ పరిధిలో సోమ వారం 10, 11, 34, 36, 37, 39, 40, 41 వార్డు శాసన సభ్యులు నంద్యాల వరదరాజులు రెడ్డి ప్రభుత్వము పెంచిన పింఛను రూ. 4000కు అదనంగా గడిచిన మూడు నెలల కాలమునకు సంబంధించి 3000 మొత్తము గా రూ. 7000 పంపిణి చేశారు. కార్యక్రమము నందు కమీషనర్ రఘునాథ రెడ్డి,వార్డు నందు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇంటింటి పింఛన్

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండ లంలో 13 గ్రామ పంచా యతీలో సచివాలయ అధికా రులతో టీడీపీ కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జులై 1 సోమవారం రోజు ఇంటింటి పింఛన్ కార్య క్రమం నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో గల 18 పల్లెలకు గాను శ్రీరామ్ నగర్ కాలనీలో సచివాలయ ఉద్యోగి అగ్రికల్చర్ అధికారి శివాంజనేయులు పింఛన్లు పంపిణీ చేయగా అతనితోడుగా టిడిపి కార్యకర్తలైన వల్లపు సురేంద్ర విజయనగరం రామకృష్ణ విజయనగరం రెడ్డన్న రామచంద్ర తదితరులు పాల్గొని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

# నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పించన్

## అటహాసంగా ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి





నందలూరు మేజర్‌న్యూస్ నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలోని రోడ్లు బవనాల అతిథిగృహంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు . పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా పెంచల దారులకు 7000 రూపాయలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈరోజు రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని ఇంటింటికి పింఛన్ల పంపిణీ సంక్రాంతి పండుగల జరుగుతుందన్నారు. వచ్చే నెల నుండి వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రకాష్ కార్యదర్శి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ లక్ష్మీ నరసయ్య. జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్ తెలుగు యువత రాష్ట్ర నాయకులు యెద్దల విజయ సాగర్ నందలూరు సర్పంచ్ మాడపోతుల రాము లెబాక సర్పంచ్ నరసయ్య నాగిరెడ్డిపల్లి వార్డు సభ్యులు నాగేంద్ర శివకుమార్ గంగాధర్. భాజపా నాయకులు గోపినేని హిమగిరినాథ్ యాదవ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమా మునిస్వామి చామంచి పెంచలయ్య దండు నాగేశ్వరరావు కానుకుర్తి వెంకటయ్య సుబ్బరాయుడు దండు నాగేశ్వరరావు అఫ్జల్ ఖాన్ మౌల ..సుధీర్. %ఎణ% ప్రసాద్ సుబ్బారాయుడు సుబ్బారెడ్డి. మట్టి బాబు . రమణయ్య. శివయ్య పవన్ కుమార్ . రమణయ్య.కుర్ర మని . గొబ్బిళ్ళ సుబ్బరాయుడు .కమాల్ భాష అల్తాఫ్.అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : వర్షాకాలం ప్రారంభం కావడంతో మారిన వాతావరణ పరిస్థితులు ఈగలు మరియు దోమల పెరుగుదలకు దోహదం చేస్తాయి కనుక ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం వున్నదని ప్రబలుతున్న వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సికె దిన్నె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు.సోమవారం సీకే దిన్నె పరిధిలోని కమ్మవారి పల్లి గ్రామంలో ఆయా వ్యాదులనుండి రక్షణ కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ వివిధ కార్యక్రమాలను రూపొందించింది. అందులో భాగంగా స్టాప్ డయేరియా (వాంతులు విరోచనాలు) కాంపెయిన్ కు రూపకల్పన చేసి ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి ప్రభావం తగ్గించాలని భావించి సంబంధిత వైద్య సిబ్బంది ద్వారా ఈ నెల 1 వ తేదీ నుండి 31వ తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తి పిల్లలలోను వృద్ధులలోను తక్కువగా ఉంటుంది కనుక వారి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని ఆయన తెలియచేసారు. అనంతరం పర్యవేక్షకుడు జనార్దన్ మాట్లాడుతూ సాధారణంగా వాంతులు విరోచనాలు సూక్ష్మ క్రిములు మనిషి శరీరంలో చేరి వ్యాధిని కలుగచేయడంవల్ల వస్తాయని , ఈగలు ఈ క్రిములను మనం తినే ఆహారపదార్థాలపై చేరవేస్తూ వుంటాయని కనుక ఈగల పెరుగుదలను నియంత్రించాలని అందుకు గాను ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వేడిగా ఉన్న ఆహారపదార్థాలను మాత్రమే భుజించాలని మలమూత్ర విసర్జన అనంతరం చేతులు సబ్బుతో కడుక్కోవడం ద్వారా కొంతవరకు ఈ వ్యాధులను నివారించుకోవచ్చని తెలియచేసారు. ఎవరైనా ఈ వ్యాధుల బారినపడినప్పుడు తక్షణమే ఓ.ఆర్.ఎస్ ద్రావణాన్ని కొద్దికొద్దిగా సేవిస్తూ ఉండాలని తద్వారా మరణాలను నివారించవచ్చని తక్షణమే వైద్య చికిత్స పొందాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శుభ్రతపై జాగ్రత్త వహించాలి

## ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పోటీలోని 20 వార్డులలో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణాల్లో మరియు ఇండ్ల నందు శుభ్రత పాటించాలని, ఈ వర్షాకాలంలో అపరిశుభ్రమైన వాతావరణాలు ఉండడం వల్ల అతిసార వ్యాధులు, జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు సచివాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మరియు వైద్య సిబ్బందితో కలిసి డయేరియా నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో చెత్తాచెదారం లేకుండా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వారంలో ఒకరోజు శుక్రవారం నాడు డ్రైడే – ఫ్రైడే కార్యక్రమం నిర్వహించుకోవాలని, ఎక్కడ నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అప్పుడే దోమలు వల్ల ప్రబలకుండా రోగాలు ప్రబల కుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# పింఛన్ల పండుగ...

మొదటి పేజీ తరువాయి



సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు.

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ :**

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 3,4,5 వార్డులలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్తాక్ హుస్సేన్ మాట్లాడుతూ పింఛన్‌ను ప్రవేశ పెట్టిన స్వర్గీయ నందమూరి తారకరామారావు గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారుల ఇంటి వద్దె సామాజిక పింఛన్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుండే సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు ఇంటి వద్దకు చేరుకొని పెన్షన్ అందచేశారన్నారు. మొదట తమ అభిమాన నాయకులైన ఎన్టీఆర్, చంద్రబాబు, మండిపల్లి రాముడు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి అనంతరం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాదర్ భాష అక్బర్, ముబారక్, అల్లాబకష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**మంత్రి సోదరుడు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ :**

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని వృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు 8,467 లబ్ధిదారులకు 170మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయడం జరిగిందని మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఒకేసారి 1000 రూపాయలు పెంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు పెంచిన పెన్షన్ వర్తింప చేస్తూ లబ్ధిదారులకు 7000 రూపాయల పింఛన్ డబ్బులను అందచేశామన్నారు. రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని వృద్ధులు వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలు కలుపుకొని 8,476 లబ్దిదారులకు 5,82,60,500 రూపాయలు నగదు పంపిణీ చేశామన్నారు. పట్టణంలోని రాయుడు కాలనీ, హరనాథ్ వీధి, అబ్బవరం, బీరాన్ సాబ్ స్ట్రీట్, కొత్తపేట పలు ప్రాంతాలలో ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మడితాటి శ్రీనివాసులు రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొనమల ఖాదరవల్లి, రంజిత్ రాయల్ సచివాలయ సిబ్బంది తో పాట వార్డు ఇంచార్జిలు పాల్గొని పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# కూటమి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన తొలి పెన్షన్ పథకం విజయవంతం - నల్లారి

మొదటి పేజీ తరువాయి

కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 28వర్గాలకు చెందిన 65,18,496మంది లబ్ధిదారులకు అంద జేయడం జరుగు తుందని, 4408 కోట్లరూపాయలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. పెన్షన్ పెంపు వల్ల ప్రభుత్వంపై అదనంగా 819 కోట్లు భారం పడుతుందని ప్రజా శ్రేయస్సు కోసం నూతన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం లో పెన్షన్ పథకం చేపట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వం జగన్ రెడ్డి అవినీతి పాలనలో గడచిన మూడు నెలలు తమ వక్ర బుద్ధితో లబ్ధిదారులకు సరిగ్గా పెన్షన్ అందకపోగా కూటమి పార్టీలు, లబ్ధిదారులకోసం గట్టి పోరాటం చేశామని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్ లన్నీ స్కాములుగా మారాయని, విమర్శించారు. ఈ కార్యక్రమం అధికారులు, టీడీపీ, బిజెపి,జనసేన,నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాలు మహిళా సంఘాలు క్షేత్ర స్థాయిలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడంతో, అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సాధించాలి



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనంతరాజుపురంనందు సోమవారం నుండి 31-8-2024 వ తేదీ వరకు జరుగు స్టాఫ్ డయోరియా క్యాంపెయిన్ లో భాగంగాపాఠశాలను దర్శించి విద్యార్థులకు సీజన్లో వచ్చు డయోరియా కీటక జనని ద్వారా వచ్చువ్యాధులు పై అవగాహన కల్పించడ మైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై. వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలకు సీజన్లో వచ్చు డయోరియా కీటకజనీత వ్యాధులపై,వ్యక్తిగత పరిశుభ్రతపై,పరిసరాల పరిశుభ్రత పైన ముఖ్యంగా ఆహారము తిన్న తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం అవసరం ఉన్నది, విద్యార్థులకు చదువు పైన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పేర్కొనడమైనది పాఠశాల లోని మరుగుదొడ్లను ప్రతిరోజు రెండుసార్లు శుభ్రం చేయాలని తెల్పడమైనది, మధ్యాహ్న భోజనము శుభ్రంగా వడ్డించాలని వంటఏజెన్సీ వారు శుభ్రత పాటించాలని ఆదేశాలించవడమైనది, ప్రతి గురువారము మధ్యాహ్నం భోజ నం చేసిన తర్వాత ప్రతి విద్యార్థులకు ఐరన్ మాత్రలు మింగించ వలసినదిగా ఆదేశించడం ఓఆర్ఎస్ ప్రాముఖ్యత జింక్ మాత్రల యొక్క ప్రాముఖ్యత గురించి కూడా వివరించడమైనది. కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్కుమార్ మెడికల్ ఆఫీసర్ తొట్టిగారిపల్లె, శిశు సంక్షేమ అధికారి శ్రీదేవి, స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, హెల్త్ ఎడ్యు కేటర్స్ బి.వెంగయ్య, జనార్ధన్ రావు ఐసిడిఎస్ సూపర్వైజర్, హెల్త్ సూపర్వైజర్ కె.వెంకటమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శిరీష, ఏ.ఎ.న్.ఎం వాణిశ్రీ స్వాతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం సోమవారం స్థానిక సీనియర్ నాయకులు రాధాకృష్ణ నిర్వహించారు. ఈ సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ గత ప్రభు త్వం చేతగానితనం కార్మి కులు 10 లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని, అందుకు ప్రధా న కారణం ఇసుక లేకపోవడం అందువల్ల కార్మికులు గత ప్రభుత్వానికి వ్యతి రేకంగా ఓటు వేసి గుణపాఠం తెలిపారు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టు కున్నారని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే ఉచిత ఇసుక అందుబాటులోనికి తేవాలని భవన నిర్మాణం కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిం చాలని, నిధులు కేటాయించి కార్మికులను మెరుగైన సంక్షేమ ఫలాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ సుబ్బి రామిరెడ్డి చొరవ తీసుకొని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ప్రమాద బీమా 10లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, ప్రసూతి కాన్పులకు 50 వేలు, వివాహ కానుక రెండు లక్షలు ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి నెలకు పదివేలు, యజమాని కోల్పోయిన కుటుంబాలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల ఆదరణ కొరకు స్థలాలను కేటాయించి ఉచితంగా పనిముట్లు గుర్తింపు కార్డు కలిగిన కార్మికులు ఎప్పుడు మరణించిన పరిహారం ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిన్ను కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చిరంజీవి, రాడ్ బెండర్ శ్రీను, రంగా రామకృష్ణ, రామాంజనేయులు మల్లేష్, నరసింహారెడ్డి, భాష పుల్లయ్య, రెడ్డయ్య, హుస్సేన్, కొండారెడ్డి శేఖర్ సుధాకర్,రాజు పాల్గొన్నారు.

# బలిజ సేన మండల అధ్యక్షులుగా వెంకటసుబ్బయ్య



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం బలిజసేన అధ్యక్షునిగా కేతరాజు పల్లికి చెందిన పంజగల వెంకటసుబ్బయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ పుల్లంపేట మండలం బలిజసేన ఆద్యక్ష పదవి ఇచ్చినందుకు బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ అనంత రాయులుకీ , నీలి ఈశ్వరయ్యకీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని, అలాగే బలిజసేన అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృత చేస్తానని, బలిజసేనలో చిత్తశుద్ధితో పని చేసి సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నని ఆయన తెలియజేశారు.

# మల్టీనేషనల్ కంపెనీతో అన్నమాచార్య యూనివర్సిటీ ఎంఓయూ



రాజంపేట,మేజర్ న్యూస్ బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటీ సోమవారం కాప్టి యస్ ఇండియా ప్రైవేటు లిమి టెడ్, హైదరాబాదు కంపెనీతో ఎంఓయూ కుదుర్చుకున్నది. ఈ మేరకు ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసినట్లు అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా కాప్టియస్ కంపెనీ సర్వీస్ హెడ్ హవీష్, శరత్ కుమార్ అల్లం, సీనియర్ లీడర్ కన్సల్టెంట్ ఉదయ్ కె, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్, జి దినేష్బాబు, టెక్నికల్ కన్సల్టెంట్ వారు కంపెనీ ప్రతి నిధులగా విచ్చేశారు. అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం సాంకేతిక బదిలీని పెంచడం, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు తెలియజేశారు. హెడ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సునీల్ పట్నాయక్ ఈ ఒప్పందంపై మాట్లాడుతూ ఇకపై ప్రతి ఏడాది ఈ కంపెనీ అన్నమాచార్య యూనివర్సిటీ నుంచి మెరిట్ స్టూడెంట్స్ను రూ. 5లక్షల ప్యాకేజీతో ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ టీపీఓ డాక్టర్ ఓ హేమ కేశవులు, ప్లేస్ మెంట్ కో-ఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఈ ఎంఓయూ మీద యూనివర్సిటీ యాజమాన్యం, ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, ప్రోఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి, కళాశాల వైచ్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, అన్నమాచార్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

# పిడియస్యూ ఆధ్వర్యంలో ఆర్డీవో ఎదుట నిరసన




రాజంపేట, మేజర్ న్యూస్ ప్రవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోనీ ఆర్డిఓకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఈ ఒక పాఠశాలలో కూడా ఫీజుల చట్టాన్ని అమల పరచ కుండా వాళ్లకు ఇష్టం వచ్చిన ఫీజులను విద్యార్థి తల్లి దండ్రుల నుండి దోచు కుంటున్నారని విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనీ, పాఠశాల నిబంధనల ప్రకారం ఏ ఒక ప్రైవేట్ పాఠశాల కూడా లేదని రాజం పేటలో ఉన్న అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో విద్యార్థులు కనీసం కూర్చొని తిన డానికి కూడా స్థలం మైదానం వంటివి లేనటువంటి పరిస్థితుల్లో ఉన్న మండ ల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారులకు అన్ని వసతులు తమ దగ్గరే ఉన్నట్టు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్తో ఫైల్స్ నమోదు చేస్తున్నారని ఈ విషయాన్ని పరిమాణంలో ఎంఈఓల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఏ ఒక పాఠశాలలో కనీసం తనిఖీ చేయనటువంటి దాఖలాలు ఉన్నాయని మేము ఇచ్చిన ఏ కంప్లైంట్పై ఆయన విచారణకు పూనుకున్నట్టుగా లేదని ఆర్డిఓకి తెలియ జేశారు. కార్యక్రమంలో పిడిఎస్యూ మండల కమిటీ సభ్యులు నాని, పవన్, చక్రవర్తి, సింహాచలం, కుపేంద్ర, లోకేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన వైవియూ కులసచివులు



కడప వైవీయూ మేజర్ న్యూస్ : కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డిలనుయోగి వేమన విశ్వ విద్యాలయం బాధ్య కులసచివులు ఆచార్య ఎస్.రఘునాథ్రెడ్డి కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యోగివేమన విశ్వ విద్యాల యం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ విధానాల ప్రకారం విశ్వవిద్యాలయ ప్రగతికి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారని తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి తను ఎప్పుడు ముందుం టానని చెప్పారన్నారు. నాయకులు అర్.శ్రీనివాసరెడ్డి, పుత్త నరసింహారెడ్డిలను కలిసి పుష్ప గుచ్ఛం అంజేసి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ అవస రాలు జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. వారు సానుకూలంగా స్పందిస్తూ విద్యాలయ అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు

# కొత్త బోయినపల్లిలో స్పెల్ 3 టీచ్ టూల్ ట్రైనింగ్



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి ఎస్జెఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్పెల్ 3టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమం మొదలైంది. ఈ కార్య క్రమంకు ముఖ్య అతిథిగా ఆర్జేడీ రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు భారతి, రాజంపేట, పుల్లం పేట మండల విద్యాశాఖధికారులు రఘునాధరాజు, చక్రధర్ రాజు ఆధ్వర్యం వహించారు. ఉదయము 9 గంటలకు నుంచి జరిగిన ఈ నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు అబ్జర్వర్లుగా వారి విధి నిర్వహణలో ఎలా తరగతిగదిలో ఉపాధ్యాయులు బోధించే బోధనా అంశాలను పరిశీలించాలి అనే అంశంపై, అనంతరం వారి పని తీరును ఎలా నివేదించాలి అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియ జేశారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమం జూలై ఒకటవ తేదీ నుంచి తొమ్మిది రోజులు పాటు రాయచోటి గవర్నమెంట్ డైట్ కాలేజీలో, రాజంపేట కొత్త బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మదనపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కాగా ఈ సందర్భంగా ఆర్జేడీ రాఘవరెడ్డిని బోయినపల్లె హైస్కూల్ ఉపాధ్యాయుల బృందం శాలువాతో సత్కరించారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

## ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని రామాపురం ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు ఆయన సోమవారం మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ నియమాల గురించి ప్రమాదాల గురించి వాహన దారులకు వివరించారు ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీప్రసాద్ రెడ్డి వాహన దారులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తికి లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని లైసెన్సు లేని వారికి 5000 జరిమానా హెల్మెట్ లేని వారికి 7000 రూపాయలు జరిమానా విధించబడు తుందని ఆయన హెచ్చరించారు. మండలంలో ఎక్కువ శాతం నేషనల్ హైవే ఉండ డంతో వాహనాల రద్దీ అధికంగా ఉంటుందని ఆటోలు పరిమితికి మించి ప్రయా ణికులను ఎక్కించకూడదని తెలిపారు. అతివేగం ప్రమాదకర మని నిదానమే ప్రధానమని ఆయన అన్నారు. లారీలలో టాపు పైన ప్రయాణం ప్రమాదకరమని హెచ్చరించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే చోటును గుర్తించి బోర్డులు పెట్టామని వాటిని గమనించి వాహనదారులు జాగ్రత్తగా ఆ ప్రాంతాలలో వెళ్లాలని వాహనదారులుకు సూచించారు ఈ కార్యక్రమంలో రామాపురం పోలీసులు నాయక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వంపై అప్పుడే విమర్శలా?!

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రభుత్వ పాలన పూర్తి స్థాయిలో మొదలవ్వక ముందే విమర్శలు చేయడం ఏమిటని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని శాసన సభ్యులు నంద్యాల వరదరాజురెడ్డి కార్యాలయంలో విలేఖ రుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూతన ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల నుంచి సంవత్సరం రోజుల పాటు విమర్శలు చేయనని చెప్పి, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు పూర్తి కాలమునుపే విమర్శలు గుప్పించడం సరికాదన్నారు. చంద్రబాబు విజన్, పాలనాదక్షతపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని వివరించారు. మెగా డీఎస్సీ విషయంలో 5 సంవత్సరాల పాటు ఒక్క జాబ్ వదలని వైసిపి విమర్శిం చడం సరికాదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 16,000 పోస్టులు వదిలారని, భవిష్యత్తులో అన్ని రకాల ఉద్యోగాలు వదులుతారని వివరించారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, కడప స్టీల్ప్లాంట్ నిర్మించ లేదని, అమరావతి రాజధాని నిర్మాణం జరగలేదని గుర్తు చేశారు. నిర్మాణా త్మక విమర్శలు చేయాలని, హుందాగా వ్యవహారించాలని సూచించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు గంటశాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

# మైదుకూరులో పెన్షలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## భోగస్ పెన్షన్లపై ఆరాతీయాలని అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణంలోని ఆకులవీధిలలో సోమవారం వృద్ధాప్య, వితంతు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ విచ్చేసి పంపిణీ చేస్తూ ఎక్కడా అవినతి చేస్తూ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి లేకుండా పరిపాలన సాగించాలని పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. గత ప్రభుత్వం పెంచిన పెన్షన్ ఇవ్వడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం లోకి వచ్చిన మొదటి నెల నుంచి ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకుంద్నారు. బోగస్ పెన్షన్లు ఉంటే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మాజీ మండల అధ్యక్షులు ధనపాల జగన్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపు ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే




జమ్మలమడుగు మేజర్‌న్యూస్ రూరల్: జులై 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే వృద్ధులు వితంతువుల వికలాంగుల పెన్షన్ల పెంచడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి గారు మందకృష్ణ మాదిగ గారికి సత్తెనపల్లిలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెంచర్లను 3000/- నుంచి 6000/- వేలకు పెంచడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వై. చిన్నయ్య, ఎం ఎస్ పి జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, సాన గంగరాజు, చంద్రకుమార్, బొంతల ఓబులేసు, వెంకట సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దస్తగిరి, శీను, నాగన్న, ఓబయ్య, సుబ్బ రాయుడు, మారెన్న, ప్రతాప్, ఆటో మునిస్వామి, విహెచ్పిఎస్ నాయకులు విక్రమ్, నాగ సుబ్బరాయుడు, విశాల్, రమేష్, శంకర్ తదితరులు

# మైనారిటీ పోలీసు అధికారులను నియమించాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ సలావుద్దీన్



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: కడప నగరంలోని 1టౌన్ 2 టౌన్ పరిధిలో దాదాపు 30 శాతం కంటే ఎక్కువ ముస్లిం మైనార్టీలు ప్రజలు నివసిస్తున్నారని తమ వర్గాలకు సంబంధించిన సమస్యలు సాధక బాధకాలు తెలియాలంటే 1టౌన్ ,2 టౌన్ పోలీస్ స్టేషన్‌లకు మైనారిటీ వర్గాలకు చెందిన పోలీసు అధికారులను నియమించాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘసేవ కులు సయ్యద్ సలావు ద్దీన్ కోరారు స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా పిర్యాదుల కార్యాలయంలో సోమవారం కలెక్టర్ వి విజయ్ రామరాజు ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి 15 సూత్రాల ప్రోగ్రాం లో ఉన్న విధంగా 25 కంటే ఎక్కువగా మైనార్టీ ఏరియాలో ఆ వర్గానికి చెందిన అధికారులే ఉండాలనే విషయం మీకు తెలియంది కాదు కాబట్టి నకాస్ ప్రాంతంలో ఏ చిన్న సమస్య జరిగిన మైనారిటీ యువకులను వేధింపుల కు గురి చేస్తున్నారని దీంతో ప్రజలు అభద్రతా భావానికి లోనవుతారని చెప్పారు ఈ ప్రాంతంలో ఎక్కువగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు ఉన్నారని వారి రక్షణ కోసం మైనారిటీ పోలీసు అధికారులను నియమిస్తే బాగుంటుందని చెప్పారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు వారు సంతృప్తి చెందేలా పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏఐసిడి ఎస్, పి డి ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు మాట్లాడుతూ అర్జీలకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పింఛన్లు పంపిణీ



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులకు పింఛన్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ మేనిఫెస్టోలో మొదటిగా ఏప్రిల్, మే, జూన్ నెలల వెయ్యి రూపాయలు కలుపుకొని జూలై నెలలో రూ. 7000 లు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం అన్ని నెరవేర్చగల సత్తా ముఖ్యమంత్రిలో ఉందన్నారు. అనంతరం పెన్షన్ పైకం తీసుకున్న లబ్దిదారులు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన పెన్షన్ పైకం ఒకసారిగా రావడంతో తమ కుటుంబంలో ఉన్నటు వంటి సమస్యలు అన్ని తీరిపోతాయన్నమాట లబ్దిదారుల నోటి గుండా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కొమర వెంకట నరసయ్య, ఓబునేని. సుబ్బమ్మ, డాక్టర్ శివకుమార్, మోదుగుల నరసింహులు, పసుపులేటి. మల్లికార్జున, సుంగుళూరు. వెంకట రమణ, గుర్రంకొండ. శ్రీనివాసులు, పసుపులేటి. మధు, అన్వర్, డాబా. రమణ, రేవిళ్ళ.బాలమునయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీతో పండగ వాతావరణం

## పెన్షన్ల పంపిణీతో చంద్రబాబుకు పాలాభిషేకం

## టిడిపి ఇన్‌చార్జ్ బీటెక్ రవి



పులివెందుల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీతో పండగ వాతావరణం నెలకొందని, పెన్షన్ల పంపిణీతో చంద్రబాబుకు పాలాభిషేకలు చేపట్టారని, మూడు నెలల బకాయిలతో కలిపి పెంచిన పెన్షన్లు పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, టిడిపి నాయకులు బీటెక్ రవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచానికే పరిమితమైన పెన్షన్ దారులు కూడా పెన్షన్ ఇవ్వడం జరిగిందని, పెన్షన్ లను సృష్టించింది టిడిపి అని, వైయస్సార్ వచ్చి వాటిని కొంచెం పెంచాడని, కానీ వృద్ధులు పెన్షనర్లకు అంత చేసాం ఇంత చేసాము అని చెప్పిన పెద్దమనిషి జగన్ రెడ్డి అని, కానీ సంక్షేమమంటే టీడీపీని చూసి నేర్చుకోవాలని చంద్రబాబు నిరూపించారన్నారు. ఈ కార్యక్ర ్మంలో టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, నాయకుడు వాసు, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జూలై 1న 4000 పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్ లకు పెరిగిన వెయ్యి రూపాయలు కలుపుకొని మొత్తంగా 7000 రూపాయలు పెన్షన్ మొత్తం జూలై 1న నాయకులు అధికారులు స్థానిక సచివాల ఉద్యోగులు, లబ్ధిదారులకు ఇంటి వద్దనే అందించడం జరిగింది అందులో భాగంగా ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ ప్రకాష్ నగర్ రానివనంలో పెన్షన్ పంపిణీ జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ భూపేష్ రామిరెడ్డి, ఎన్డీఏ, కూటమి నాయకులు మున్సిపల్ కమిషనర్, సిబ్బంది మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలసి ఎంపీటీసీ నవీన్ కుమార్, స్థానిక నాయకులు బాల అంకిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డిలు పింఛన్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ పింఛన్లు అందజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

## నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కలసపాడు మండలంలోని గంగాయపల్లె గ్రామంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త కొని రెడ్డి రితీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గంగాయపల్లి గ్రామంలో పెన్షన్లకు పంపిణీ కార్యక్ర మంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాలను కొనసాగించేందు కు, రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుము బిగించారన్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పండుగ లాగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు సచివాలయ సిబ్బంది తో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మండల టిడిపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ,బద్వేలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాధన కారి రంతూ, ఎగువ తమలపల్లె టిడిపి నాయకులు జి వెంకట్ రెడ్డి మాజీ సర్పంచి మాబు భాష పల్లె ఉమా మహేశ్వర్ రెడ్డి దాదా హయత్ సైద్ బాషా. కార్పెంటర్ అబ్దుల్, టిడిపి నాయకులు గంగాయపల్లె ఎం చెన్నయ్య ఓబులేసు సుధాకర్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఒద్దె పోగు సత్యం,సింగరాయ పల్లి టీడీపీ నాయకులు యంబడి కిరణ్ కళ్యాణ్ అనిల్ టిడిపి కార్యకర్తలు. యువకులు పింఛనిదారులు ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.SURYAA.com
02 మంగళవారం, జులై 2024

## పెన్షనుదారుల జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు

**31వ వార్డు ఇన్‌చార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పెన్షన్ దారుల జీవితాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని 31వ వార్డు ఇన్‌చార్జ్ తమ్మిశెట్టి రామ కృష్ణ పేర్కొన్నారు. సోమవారం లబ్ధిదారులకు పెంచిన రూ.4 వేలతోపాటు ఎన్నికల హామీ మేరకు గత మూడు మాసాలకు అదనంగా రూ.3 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై రామకృష్ణతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫింఛన్ ఈరోజు పండుగ రోజు అని,ఒకే నెలలో రూ.7000 పెన్షన్ అందజేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. ఇక ప్రతి నెల ఇదేవిధంగా వార్డులో పెన్షన్లను పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, శ్రీరాములు, మార్పూరి రమేష్, మార్పూరి వరుణ్, చలపతి, టైలర్ బాబు, సుజాతమ్మ, వై.జి.రామచంద్ర, మొటుకు రమణ, పార్వతమ్మ, తిరుపాల్ నాయక్, పి.శ్రీనివాసులు నాయుడు,దాదు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా చాపాడు వైద్యులకు సన్మానం



చాపాడు, మేజర్‌న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులుగా పని చేస్తున్న డాక్టర్ జి.రాజేష్ కుమార్, డాక్టర్ బి.శ్రీవాణిలకు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య మాట్లాడుతూ డాక్టర్లు దేవునితో సమానమని, అమ్మ కడుపులో ఉన్నప్పుడు ప్రాణం పొసేవాడు దేవుడు అయితే ఆ ప్రాణం పోకుండా పునర్జన్మను ప్రసాధించేవారే డాక్టర్లు అని, కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తే కనిపించే ఈ దేవుళ్ళు మనకు పునర్జన్మ కలిగిస్తారని, వైద్యులే అసలైన దేవుళ్ళని కొనియాడారు. సొంత వారే చేయి అందించని వెళ అన్ని తామై వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు బాబురెడ్డి, సరస్వతీ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, యుడిసి లోకేష్, స్టాఫ్నర్స్ సావిత్రి, సిబ్బంది నరేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుకి పాలాభిషేకం



పుల్లంపేట, మేజర్‌న్యూస్:వృద్ధులకు, వితంతువులకు విభిన్న ప్రతిభావంతులకు ఎన్నికల సమయంలో పెన్షన్ పెంపు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంపు చేసి ఈరోజు ఒకటవ తేదీనే పంపిణీ చేయడం జరిగింది. కావున వారికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ పుల్లంపేటలోని ఎస్ బి వి డి సభా ప్రాంగణం లో చంద్రబాబు కి విభిన్న ప్రతిభావంతుల సేవ సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి పుష్ప పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు పెంచిన పెన్షన్ ఎంతో సంతోషాన్ని , మనోధైర్యాన్ని కల్పించారని చెప్పారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల హక్కుల చట్టము 2016 పక్కాగా అమలు చేసి అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా చొరవ చూపించాలని, రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. అదేవిధంగా పెన్షన్ పెంపుకు సహకరించిన ఎన్డీఏ కూటమైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అదేవిధంగా ఉద్యమాల పోరాటయోధుడు మందకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, సంఘం ఉపాధ్యక్షులు వాహిద్, సభ్యులు జ్యోతిశ్వర్,ఆనంద్, సంగం వాలంటర్ నాగార్జున, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నేర చట్టాలతో ప్రజల హక్కులకు విఘాతం!

**జీవించే హక్కును కాలరాచేవిగా కొత్త నేర చట్టాలు**

**కొత్త నేర చట్టాల అమలును ఆపాలని భారత న్యాయవాదుల సంఘం డిమాండ్**



రాయచోటి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాలు ప్రజల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటి అమలు తక్షణం ఆపివేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ , రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నేరచట్టాల ను జూలై 1 నుండి అమలు చేస్తున్న సందర్భంగా వారు అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాలు ఏవైనప్పటికీ అప్పటివరకు ఉన్న చట్టాల కంటే మెరుగ్గా ఉండాలి కానీ కొత్త నేర చట్టాలు ప్రజల జీవించే హక్కును కాలరాచే విధంగా ఉన్నాయని ఈ చట్టాలను అమలు తక్షణం ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. 95 శాతం వరకు పాత సెక్షన్లను నంబర్లు మార్చడం ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్ లకు దేశ ప్రజలందరికీ సంబంధం లేని భాషలో పేర్లు పెట్టి గందరగోళపరిచే విధంగా ఉన్నాయని వీటిని అర్థం చేసుకోవడానికి మరో 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని అన్నారు. నిపుణులతో కానీ పార్లమెంటులో గాని సరైన పద్ధతిలో చర్చించకుండానే చట్టాలను తయారు చేశారని వారన్నారు. ఇండ్ల స్థలాల కోసం మిగులు భూముల పంపకాల కోసం పోరాటం చేసేవారు, ప్రజల సమస్యలపై పోరాటమే నేరంగా పరిగణించబడుతుందని పోరాడే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన తదితర సంఘాలు అందులో పనిచేసే కార్యకర్తలు నాయకులు నేరస్థులవుతారని వారికి బేడీలు వేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తారని ఈ చట్టం చెబుతోందని వారన్నారు. ప్రజల హక్కులను హరించే ఉండే ప్రభుత్వ విధానాలను విమర్శించే కవులు, కళాకారులు ,మేధావులు నేరస్తులు అవుతారని వీరి చర్యలు టెర్రరిస్టు చర్యలుగా ఈ చట్టంలో వర్ణించబడ్డాయని వీరు ప్రజల కోసం చేసే పనులన్నీ కూడా నేరా లుగా పరిగణించి ఐదు సంవత్సరముల నుండి జీవితకాలం వరకు శిక్షలు విధించే విధంగా ఈ చట్టాలు ఉన్నాయని తెలిపారు. పోలీసు అధికారి ఇచ్చే ఆదేశాలను వినకపోతే 24 గంటలు నిర్బంధించవచ్చునని ,అనుమానం మీద పోలీసులు 24 గంటల పాటు పౌరులను నిర్బంధించవచ్చునని ఈ చట్టం చెబుతోందని ఇది ప్రస్తుతం ఉన్న చట్టాలకు విరుద్ధమని ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులకు విరుద్ధమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్ ధనుంజయ్ కుమార్ కృష్ణయ్య హెూమయోన్ బాషా, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు అక్బర్ అలీ పామయ్య న్యాయవాదులకు మద్దతుగా పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని కలిసిన కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లు



పులివెందుల రూరల్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని జూనియర్ కాంటాక్ట్ లెక్చరర్లు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వాటిలో భాగంగా సోమవారం పులివెందులలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లు కలిసి కాంట్రాక్ట్ లెక్చరర్‌లను రెగ్యులర్ చేయాలని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయాలపై రామ్ గోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి తొందర్లోనే వారు అడిగినటువంటి విషయాలపై చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్లు బి బై రెడ్డి ,వై వి రమణారెడ్డి , ఓ.రవి, ఎన్ అంజి, డీ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థినుల ఉత్తమ ప్రతిభ





పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : ఈ ఏడాది 2023-24 తమ కళాశాల విద్యార్థినులు పలు పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయ మరియు అంతర్జాతీయ ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల్లో ప్రవేశం పొందారని తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు మరియు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంకు మంచి పేరు తీసుకువచ్చారని పులివెందుల ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్.ఎస్. బేగ్ తెలిపారు. కళాశాల కార్యాలయంలో అయన మాట్లాడుతూ కళాశాల నాల్గొవ సంవత్సర విద్యార్థిని కుమారి. చింతా శ్రీలేఖ, ఆంధ్ర ప్రదేశ్ పీజీసెట్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో రాష్ట్రంలోనే ప్రధమ ర్యాంకు సంపాదించటం తమ కళాశాలకు గర్వకారణం అని అన్నారు, మరియు అల్ ఇండియా గేట్ గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ఉత్తమ ర్యాంకు సంపాదించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ ఐ.సి.టి ముంబయిలో మెరిట్ ఆధారంగా సీటు పొందిందని తెలిపారు, డాక్టర్. ఎమ్.ఎస్. బేగ్ మాట్లాడుతూ కుమారి. చింతా శ్రీలేఖ వివిధ రాష్ట్రాల వ్యవసాయ యూనివర్సిటీల మధ్య జోనల్ లెవల్లో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో రెండవ స్థానం పొంది తద్వారా జాతీయంగా అగ్రికల్చర్ సైన్స్ కాంగ్రెస్, కేరళలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో యూనివర్సిటీ తరపున పాల్గొనడం జరిగిందని తెలిపారు. మరొక నాల్గొవ సంవత్సర విద్యార్థిని కుమారి. కోనప్పగారి చైతన్య కూడా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించుటకు జి.ఆర్.ఇ. టోఫెల్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ జార్జియాలో ఎమ్.ఎస్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదువుటకు సీటు పొందిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థినులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను డాక్టర్. మణి మేడమ్,డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మరియు డాక్టర్. ఎమ్.ఎస్. బేగ్ , కళాశాల అసోసియేట్ డీన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన గౌరవ రవాణా, క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి





చిన్నమండెం మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలంలో సోమవారం రవాణా యువత మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు చిన్నమండ మండలంలో 13 గ్రామపంచాయతీలో తెలుగు దేశం కార్యకర్తలు నాయకులు, మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండపల్లి హరితమ్మ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పార్టీ నాయకులు 3000 రూపాయలు ఇస్తున్న పింఛను 7000 రూపాయలు పంపిణీ చేశారు. కార్యక్రమం అంగరంగ వైభవంగా పండుగ జరుపుకున్నారు అవ్వ తాతలు వృద్ధులు వికలాంగులు వితంతువులు వంటిది మహిళలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే రవాణా, క్రిడల శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి ఫోటోలకు పాలాబిషేకం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఎగువ తంబళ్లపల్లె పంచాయతీలో 99 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



కలసపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పించను పెంపు హామీ మేరకు ఉదయం సాయంత్రం 6గంటల లోపు సచివాలయ సిబ్బంది నేరుగా ఇంటింటికి వెళ్లి పింఛను డబ్బులు అందించాలనే ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సచివాలయ సిబ్బంది. ఏప్రిల్, మే, జూన్ నెలల డబ్బు మూడు వేలు కలుపుకొని జూలై నెలకు సంబంధించిన 4 వేలు కలుపుకొని మొత్తం 7 వేలు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు యంబడి కిరణ్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నిర్ణయం వృద్ధులు వితంతువులు వికలాంగులు వారికి చేతివృత్తుల వారికి పెన్షన్ ద్వారా వారి జీవితాల్లో తెలుగు నింపాలనే ఉద్దేశంతోనే పెన్షన్ పెంచడం జరిగిందన్నారు గత వైసిపి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన వైసిపిని మట్టికరిపించి ఇంటికి పంపించడం ఆనందించదగ్గ విషయమని ఆయన తెలిపారు ఎగువ తంబళ్లపల్లె పంచాయతీ పరిధిలో 446 పింఛన్లు ఉన్నాయి. జగన్ హయాంలో వీరికి పింఛను 3 వేలు ఇచ్చేవారు. అయితే టీడీపీ కూటమి అధికారం లోకి యిచ్చినందున పింఛను 4 వేలు ఇస్తామని అదీ కూడా ఏప్రిల్ నెల నుంచే వర్తిస్తుందని ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే ఎన్నికల హామీ లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు జూలై నెలలో 4 వేలు కలుపుకొని మొత్తం 7 వేలు అందించడం జరిగింది పంచాయతీ పరిధిలో 446 మంది పింఛను తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రికి. అవ్వ తాతలు అక్క చెల్లెమ్మలు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వర రెడ్డి సచివాలయ ఏఎన్ఎం షాహిణి ద్వారా. సింగరాయ పల్లెలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 99 శాతం పంపిణీ చేయడం జరిగింది

## చంద్రబాబు తోనే అందరికీ సంక్షేమం

**టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి**



పుల్లంపేట, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వృద్దులు వికలాంగుల ముఖాల్లో సంతోషం తీసుకువచ్చేందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు.సోమవారం పుల్లంపేట మండలం రంగంపల్లి పంచాయితీ గొల్లపల్లి లో ఆయన పింఛన్లు పంపిణీ చేసారు. హామీ ఇచ్చిన నెల నుండి పెంచిన వెయ్యి రూపాయలతో కలిపి మూడు నెలలకు 3000 అలాగే ఈ నెల నాలుగు వేల రూపాయలను కలిపి 7,000గా లబ్ధిదారులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, అలాగే వికలాంగులకు 3000 నుండి 6000 రూపాయలుగా పింఛన్లను పెంచిన ఘనత కూటమి నాయకులకు దక్కుతుందని, సంక్షేమం అంటే బడుగుల ముఖాలలో ఆనందం నిండాలని, అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఇంటి వద్ద కు పింఛన్ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తో పాటు రంగంపల్లి పంచాయతీ తెలుగు దేశం, జనసేన ,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని పెన్షన్లు అందజేసారని, రాబోయే కాలంలో పంచాయతీ లో ప్రభుత్వ పథకాలు సామాన్య కార్యకర్తల కు చేరేటందుకు స్థానిక నాయకుల సహకారంతో పాటుపడతాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే వెంకట సుబ్బారెడ్డి, సింగమాల రెడ్డయ్య రెడ్డి రెడ్డి, నాయుడు రామయ్య, గురంకొండ సుబ్రహ్మణ్యం, పసుపులేటి శివ కుమార్, కంచర నరసింహారెడ్డి పాల్గొని వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరిగింది.

## 10 వేల మట్టి శివలింగాలు తయారి



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలోని మహిళలందరూ కలిసి పదివేల మట్టి శివలింగాలు తయారు చేశారు. వారణాసిలోని సామవేదం షణ్ముఖ శాస్త్రి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో జరగబోయే కోటి శివలింగాల పూజా కార్యక్రమానికి రాజంపేట మహిళలందరూ కలిసి పదివేల మట్టి శివలింగాలు ఏర్పాటు చేశారు. వాటిని తిరుపతి సేవా సంఘం ఆధ్వర్యంలో వారణాసికి తరలిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మహిళలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆ మట్టి శివలింగాలు తయారు చేయడంలో ప్రముఖ పాత్రలు పోషించారు వారందరికీ కూడా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని తయారీ చేయించిన మహిళలు తెలియజేశారు.

## రాజంపేట లో పెన్షన్ పండుగ సంబరాలు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణ పరిధిలో ఉస్మాన్ నగర్ బూత్ నెంబర్ 152 లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ షాహిద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నెలనుంచి సామాజిక పెన్షన్లు 3000 నుండి 4000 లకు పెంచిన 3000 కలిపి 7000, వికలాంగులకు 3000 నుండి 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15000 ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం సోమవారం అర్హులకు పింఛన్ పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పింఛను లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు వారు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఉస్మాన్ నగర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు




రాజంపేట, మేజర్‌న్యూస్:ఐఎంఏ హాల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే వైద్యులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి సి రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై ఒకటో తారీఖున జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్లకు ఎంతో గురుతమైన బాధ్యత ఉందని రోగులకు సరైన సమయంలో సరైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు వైద్యుల దినోత్సవ సందర్భంగా రాజంపేటలోని ప్రముఖ వైద్యులు ఆయన డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శ్రీహరి డాక్టర్ అబూబకర్ల సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగరాజు నరసింహారాజు కార్యదర్శి పీ సంతోష్ కోశాధికారి నరసింహ సభ్యులు డాక్టర్ సుధాకర్ పోతుగుంట రమేష్ నాయుడు పిడికిట్టి నాగేశ్వరరావు పెనిగళ్లపాటి చంద్ర టి లక్ష్మీనారాయణ షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య డాక్టర్ జగన్మోహన్ డాక్టర్ బాలరాజు లయన్ నాజర్ రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : ఒంటిమిట్ట మండలం పోలు బుచ్చయ్య గారి పల్లె గ్రామం కడప చెన్నై జాతీయ రహదారిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం పరిసరాల్లో ఈరుకురాళ్ల బోటు వద్ద ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి హైదరాబాద్కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ట్రావెల్స్ బస్సు కడప నుంచి చెన్నై ఎయిర్ పోర్టుకు వెళుతున్న కారు వాహనం ఇరుకురాళ్ల బోటు వద్దకు చేరుకోవడంతో దురదృష్టవశత్తు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్న నేపథ్యంలో కారులో ప్రయాణిస్తున్న చంద్ర ఓబులేసు (38),హర్షద్ (28)ఆష్టట్ (28)అనే ముగ్గురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఒంటిమిట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్సనిమి త్తం108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించి జాతీయ రహదారి కావడం చేత ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా వాహనాలను సురక్షిత ప్రాంతంలో మళ్లించడం కేసు నమోదు చేయడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చేస్తాం ..

మొదటిపేజీ తరువాయి

చేపడుతున్నామని తెలిపారు.అలాగే పెన్షన్ దారులకు ప్రతినెలా 1వ తేదీ ఇంటి వద్దె పెన్షన్ పంపిణీ జరుగుతుందని దళారీలకు ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని పెన్షన్ దారులకు సూచించారు.అలాగే తమ వార్డులలో డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య, రేషన్ పంపిణీ సమస్య, అర్హులైన వారికి రేషన్ కార్డుల మంజూరు తదితర ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ లతో కలిసి పెన్షన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తున్న పెన్షన్లు వారికి వివరించి పెన్షన్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివ శంకర్ రెడ్డి, సలోమీ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్దారులు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# శివాలయం రూముల వేలం

గడ్డం నరసింహులు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక ఎంఆర్పిఎస్ కార్యాలయంలో శివాలయం రూముల వేలం, ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ గడ్డం నరసింహులు మాదిగ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశం లో గడ్డం నరసింహులు మాదిగ మాట్లాడుతూ.. స్థానిక పట్టణంలోని అగస్తేశ్వర స్వామి దేవాలయం సంబంధించి 14 రూములకు మంగళవారం వేలం నిర్వహిస్తూ ఉన్నారని, ఈ వేలంలో ఎస్సీలకు సంబంధించి 15శాతం రిజర్వేషన్ ఉన్న, అధికారులు పట్టించుకో కుండా వేలంపాట నిర్వహించడం దారుణమని, దశాబ్దాల నుండి కొందరు మాత్రమే రూముల్లో ఉంటున్నారని, అసలు విషయం ఏమిటో అర్థం కావడం లేదని, ఎస్సీలకు ఎప్పుడు కూడా రూములు కేటాయించలేదని, గత మూడేళ్ల కిందట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిలువరించావని, కానీ ఆరోజు ఒప్పుకోలేదని ,ఇప్పుడైనా ఎస్సీలకు న్యాయం జరుగుతుందా అంటే జరగడం లేదని, అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ అవినీతి తో రూములు మొత్తం కొందరికే చెందుతున్నాయని, మిగతావారు వేలం పాటలకి వచ్చినా కూడా వారిని బెదిరించి పై ప్రాంతంలో గురిచేసి పక్కకు తప్పిస్తూ ఉన్నారని ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఇన్చార్జ్ గడ్డం నరసింహులు మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయల సీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి, రాయలసీమ విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య మాదిగ పాల్గొన్నారు.

# అట్లూరులో పెన్షన్ పంపిణీ



అట్లూరు, మేజర్ న్యూస్: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్ల ముందు మేనిఫెస్టోలో పెట్టిన హామీ సామాజిక పింఛన్లు పెంపు పై సంతకం చేసి నిరూపించారని ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం కింద జూలై ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ చేయాలని ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఏప్రిల్ మే జూన్ నెలలకు మూడు నెలలకు కలిపి 7000 రూపాయలు పెన్షన్లు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి సోమవారం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామంలో పెన్షన్దారులకు అందజేశారు. మండలంలో ఉన్న 12 పంచాయతీ లలో సచివాలయ సిబ్బంది ఇంటి దగ్గరికే వెళ్లి ఉదయం ఆరు గంటల నుండే పెన్షన్ అందజేశారు అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తుందని మేనిఫెస్టోలో పెట్టిన అంశాన్ని నెరవేర్చి అవ్వ తాతల కుటుంబాలకు, వికలాంగులకు సంతోషాన్ని నింపారని ఆమె పేర్కొన్నారు రాష్ట్రంలో గత ప్రభుత్వానికి చంద్రబాబు ఎన్డియే కూటమి పాలనకు తేడా గమనించాలని ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడుకి తోడుగా అండగా నిలబడాలని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, సురా గంగిరెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య పొత్తపి రమాదేవి, అమర్నాథ్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుపికేశవ, ఈశ్వర్ రెడ్డి పొత్తపి నరసింహ, చంద్ర శేఖర్ రెడ్డి, సిపిఎం శేషారెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, మద్దిక పుల్లారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఉమ్మడి కూటమి ప్రభుత్వం పండుటాకుల ముసలి వారి కళ్ల ల్లో ఆనందాన్ని నింపడం జరిగింది ఉమ్మడి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల పెంచిన వెయ్యి రూపాయలు తోపాటు పెంచిన పింఛను 4000 తో సహా 7000 రూపాయలు అందించడం జరిగింది ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సాయి వికాస్ రెడ్డి ఉదయం 6 గంటలకే చింతల్ చెలక గ్రామంలో వచ్చి పింఛన్ పంచడం ప్రజలకు మీద వారికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది ఈ కార్యక్రమాన్ని అత్యంత దిగ్విజయంగా స్థానిక సర్పంచ్ గుత్తి నరసింహ ఎంపీటీసీ నాగార్జున పర్యవేక్షించారు ఈశాన్యం నుండి పింఛన్ పంపిణీ ప్రారంభించిన సాయి వికాస్ రెడ్డి మండలంలో మిగతా గ్రామాలలో కూడా సుడిగాలి పర్యటన చేస్తూ అనేక గ్రామాలలో పింఛన్ పంపిణీలో పాల్గొన్నాడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పుడూ కూడా ముందంజలో ఉంటారని సాయి వికాస్ రెడ్డి తెలియజేశారు నాగవరంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులు అంతగాన నరసింహ ప్రసాద్ చిట్వేలి టౌన్ లో బిజెపి అధ్యక్షుడు వెంకటరెడ్డి కందుల వారి పల్లి లో కాకర్ల నాగార్జున పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఫోటోకి పాలాభిషేకం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఉండవల్లి చంద్రబాబు నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారులకు పెంచిన పెన్షన్ అందించిన సందర్భంగా చేతి పైన చంద్రబాబు టాటో వేయించుకుని చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సిబిఎన్ ట్రస్ట్ చైర్మన్ జి అభినేత్ర చంద్రబాబు పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు నేపథ్యంలో ఆర్థిక సంక్షోభంలో కూడా చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని అభినేత్ర కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులి చిన్న కిరణ్ అశోక్ నాయుడు రమేష్ పాల్గొన్నారు.

# డీఎస్సీ గురించి మాట్లాడే నైతికత వైసిపి నాయకులకు లేదు

మాజీ వైస్ ఛైర్మన్ జబీవుల్లా



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : డీఎస్సీ గురించి మాట్లాడే నైతికత వైసిపికి లేదన్ టిడిపి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా పేర్కొన్నారు . సోమ వారం స్థానిక వన్ టౌన్ సమీపంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీఎస్సీ పై మాట్లాడే నైతికత వైసిపికి లేదన్నారు. గత 5 సంవత్సరాల పాటు ఒక్కసారి కూడా డీఎస్సీ వదలకుండా ఎన్నికలకు ముందు 6000 పోస్టులు వదిలారని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే 16000 పోస్టులు వదిలారని వివరించారు. ఒకటవ తేదీ సందర్భంగా ఎన్నికలలో బాబు ఇచ్చిన పెన్షన్ హామీ నెరవేర్చారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తనను ఓడించారని, ప్రజలు మోసపోయా రని అన్నారని, కానీ వైసిపికి వేయి రూపాయల పెన్షన్ పెంచటానికి 5 సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థను వైసిపి వారి అవసరాల కోసం వాడుకొని రాజీనామా చేయించుకొని మోసం చేశారని గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంధి ప్రస్తుతం పెంచిన ఫించన్ దాదాపు 90 శాతం పెన్షన్ పంపిణీ చేశారని, చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ను ముఖ్యమంత్రి బాబు అందించారని వివరించారు. జాతీయ స్థాయిలో బిజెపితో అవసరం కాబట్టే వారితో పొత్తు పెట్టుకున్నామని, కానీ వైసిపి వారు మాత్రం దొడ్డి దారిలో బిజెపికి మద్దతు తెలిపారని విమర్శించారు. సంవత్సరం వరకు మాట్లాడనని తెలిపిన మాజీ ఎంఎల్ఏ రాచమల్లు, ప్రస్తుతం టిడిపికి వస్తున్న ఆదరణ ఓర్వలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. వరద నాయకత్వంలో ప్రొద్దుటూరులో తామంతా పని చేస్తామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వాలు మారినా... చిత్రపటాలు మారవా!




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మాజీ ముఖ్య మంత్రి జగన్ మీద ఉన్న ప్రేమ సచివాలయ సిబ్బందికి పోయి నట్లు లేదు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కూడా సచివాలయాల పైన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు దర్శనమిస్తుండడంతో సచివాలయాలకు వచ్చిన ప్రజలు సచివాలయ సిబ్బం దిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు మండలానికి కూత వేటు దూరంలో ఉన్న కేఎస్ అగ్రహారం పంచాయతీ సిబ్బందికి మాజీ ముఖ్యమంత్రి ఫోటో మార్చాలన్న ఆలోచన కూడా రానట్లు ఉంది తక్షణమే స్పందించి సచివాలయాల పైన ఉన్న బొమ్మను తొలగించి ప్రస్తుత ముఖ్య మంత్రి ఫోటోలు ఉండే విధంగా చేయవలెనని ఆ పంచాయతీ ప్రజలు ప్రభు త్వాన్ని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు తక్షణమే మండల అధికారులు చొరవ చూపాలని ఇంకా ఎక్కువ సచివాలయంలో కూడా మాజీ ముఖ్య మంత్రి బొమ్మ దర్శనమిస్తుందని ఈ విషయంపై మండల అధికారులు తక్ష ణమే సచివాలయ అధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరు చున్నారు. కొన్ని సచివాలయాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రితో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి ఫోటో కూడా ఉండాలని తెలియజేసిన ఇంత వరకు కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదని విశ్వసనీయ సమాచారాము ఈ విషయం పై మండల అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మెల్యే, సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం



చాపాడు మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బద్రిపల్లె గ్రామంలో సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంగా పింఛన్ అందుకున్న వృద్ధులు మరియు వికలాంగులు చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చిత్ర పటాలకు పాలభిషేకం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు మేకల బాబు, నాగరాజు యాదవ్, చంద్రమోహన్రెడ్డి, రామకృష్ణ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందం సుబ్బయ్య హత్య కేసును సిఐడి అప్పగించాలని లోకేష్ను కోరాం

టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ గతంలో టిడిపి అధికార ప్రతినిధి నందం సుబ్బయ్య హత్య కేసును సిఐడి అప్పగించాలని టిడిపి జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబును కోరామని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన నివాసంలో నందం సుబ్బయ్య భార్య అపరాజిత, తల్లితో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వల్ల టీడీపీ నాయకుడు నందం సుబ్బయ్య చంపబడ్డరని అన్నారు. నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఆయన బామ్మర్ది మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, అన్న కిరణ్ కుమార్రెడ్డి అరాచకాలను నందంసుబ్బయ్య ఎక్కడ బయట పెడతాడోనని అతి కిరాతకంగా మున్సిపల్ అధికారులు,మున్సిపల్ కార్మికులు, వైసీపీ నాయకులు, సామాన్య ప్రజలు ఎదుట హత్య చేశారన్నారు. నందం సుబ్బయ్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ కేసును సిబిఐకి అప్పగించాలని మంత్రి నారాలోకేష్ను కోరామనీ అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పుల్లూరు పంచాయతీలోని టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా. సుధాకర్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పంచాయతీలోని కంచన్దారులకు పెన్షన్దారులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మాట ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మాట తప్పరని లబ్ధిదారులకు వారు తెలియజేశారు చంద్రబాబు నాయుడు ఎలక్షన్కు ముందు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు చేశారని వికలాం గులకు దివ్యాంగులకు 6000 రూపాయలు చేశారని వారికి తెలియజేశారు కార్యక్రమం లో ఇరగం రెడ్డి.ప్రతాప్ రెడ్డి నంద్యాల.సుబ్బయ్య యాదవ్ ఇరగం రెడ్డి.ప్రసాద్ రెడ్డి నంద్యాల.రవి జన్నవరం.శివారెడ్డి గోవింద్.సుబ్బయ్య మిట్ట.హరి రెడ్డి శివారెడ్డి కమ్మ.నరసింహులు మీసాల.విజయ్ మోహన్ కమలాపురం. పరుక్ అహ్మద్ పల్లె.గంగాధర్ పల్లె.గంగులయ్య సమీ మీసాల. విశ్వేశ్వరరావు బాబు నాగేంద్ర చిన్న వెంకటసుబ్బయ్య రమేష్ సుధాకర్ రాజు చిన్న పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమంలో తొలి అడుగు పెరిగిన పింఛన్లు

### పింఛన్లు అందజేసిన టిడిపి శ్రేణులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : బిపేదల సంక్షేమంలో తొలి అడుగు పడింది. పెరిగిన పింఛన్ సొమ్మును పండుగ వాతావరణంలో అందజేయడం జరుగుతోందని టిడిపి నాయకులు అభిలాష్ వెంకటమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెండ్లూరు తలసీమియా ఎస్పీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి పెంచిన పెన్షన్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు అందజేస్తూ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా సామాజిక భద్రతా పెన్షన్ పెంపు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని, ఎన్టీఆర్ భరోసా పేరుతో అర్హులైన లబ్ధిదారులకు రూ. 4 వేలు చొప్పున పింఛన్లను గత మూడునెలల పాటు పెంచిన సొమ్ము రూ.3వేలతో కలిపి మొత్తం రూ.7వేలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ అమలు చేస్తున్నందున రెట్టింపు భరోసా లబ్ధిదారులకు కలిగిందని, బితెలుగుదేశం పార్టీ మహాకూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో ప్రజలకు మంచి రోజులు

### పండగల ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ







రాజుపాళెం,మేజర్ న్యూస్: రాజుపాళెం మండలంలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సోమవారం పండుగల నిర్వహించారు మండలంలో వివిధ పెన్షన్ దారులు 4,753 వేల మంది ఉన్నారు.వారికి ప్రభుత్వం నుండి పెన్షన్ల కిందరూ3,12,47,000 కోట్లు అందించారు తెల్లవారు జామునుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బంది బయో మెట్రిక్ ఐరిష్ ద్వారా పంపిణీ చేశారు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇంచార్జి ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ పర్యవేక్షిం చారు. ఈ పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపుదల లో భాగంగా రూ 3000 వేలు ప్రస్తుత పెన్షన్ 4000 కలిపి అందజేశారు వృద్ధాప్య ఒంటరి మహిళ వీవర్స్ డప్పు కళాకారులు ఒక్కొక్క పింఛన్దారునికిరూ7,000వేలు అందించారు అలాగే వికలాంగులకురూ6,000వేలు పంపిణీ చేశారు. అభయ హస్తం పెన్షన్ రూ 5,00 ఇచ్చారు ముందుగా పెన్షన్ల పంపిణీ సర్వర్ పని చేయకపోవడంతో కొద్దిగా ఆలస్యం జరిగింది ఆ తర్వాత పెన్షన్ల పంపిణీ వేగవంతం చేశారు. ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పర్లపాడు గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి పెన్షన్ దారులకు పెన్షన్ కానుకను అందించారు. అలాగే కొర్రపాడు గ్రామంలో మండల టిడిపి నాయకుడుధనిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా పెన్షన్లు అందించారు. కొట్టాల గ్రామంలో జిల్లా తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి, శివారెడ్డి టంగుటూరులో మాని కిందఖాదర్ బాషా,వెలవలి గ్రామంలో మాజీ సర్పంచ్ జయ వీర ప్రతాపరెడ్డి పగిడాల గ్రామంలో భూపాల్ రెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిఅర్క టవేముల గ్రామంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి వెంకటసుబ్బన్న ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది

## నాటక రంగానికి "రాముడు చేసిన సేవ మరువరానిది

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: వైయస్సార్ జిల్లా రంగస్థల కళాకారులలో తిరుపతి వెంకట కవుల పాండవోద్యోగం నాటకంలో భీముని పాత్రకు జట్టి శ్రీరాము లు( బంకు రాముడు) ప్రాణం పోశారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. జూన్ 20 వ తేదీ శ్రీరాములు పరమపదించిన సందర్భంగా కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ కల్చరల్ క్లబ్ వారు, శ్రీరాములు కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాములు అనేకమార్లు తన నటన వైభవం తో భీముని పాత్రను పోషించి ప్రేక్షకుల ఆదరణ పొందారన్నారు. మందలపర్తి మురళి మాట్లాడుతూ కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బుకు పది సంవత్సరాలు అధ్యక్షుడిగాఉండిసేవలందించారన్నారు.జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ భీముని పాత్రనే కాకుండా ఆయన దుర్యోధనుడు అర్జునుడు మొదలైన పాత్రలను కూడాచక్కగా పోషించా రని అన్నారు.బ్యాంకు గంగయ్య మాట్లాడుతూ శ్రీరాములు వేమన నాటకంలో కోయ దొర పాత్రను సమర్థవంతంగా పోషించి ప్రశంసలు అందుకున్నారన్నారు. వలసిగాండ్ల సుధాకర్ ప్రసంగిస్తూ బాల నాగమ్మ నాటకంలో మాయల ఫకీరు పాత్రను పోషించడంలో ఆయనకు ఆయనే సాటి అనిపించుకున్నారన్నారు. కార్యక్రమంలో కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి,హార్మోనిస్టు వెంకటసుబ్బయ్య, భూమి రెడ్డిస్వరూప రాణి, తక్కోలు సుబ్బన్న, బాల ఓబయ్య,శ్రీరాములు తమ్ముడు సంటెన్న, కుమారులు చెన్నయ్య,రఘు, హరి,మనుమలు, మనువరాళ్లు పాల్గొన్నారు.

## మరాఠీల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తా

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ



మదనపల్లె, మేజర్‌న్యూస్: మరాఠీలకు అన్నివిధాలా అండగా ఉంటామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.ఆదివారం మరాఠ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు బస్టాండ్ కూడలిలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ,అనంతరం బొంతల వారి సత్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరాఠీల కీర్తి ప్రతిష్టలను పెంచి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన మహావీరుడు ఛత్రపతి శివాజీ అన్నారు.అటువంటి మహనీయుడు విగ్రహ ఏర్పాటు మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు.అదేవిధంగా మరాఠీల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు.మరాఠీల కోసం 10 కుంటల స్థలం కేటాయిస్తామని,అందులో చత్రపతి శివాజీ ఫంక్షన్ హాల్ నిర్మించుకోవాలని సూచించారు.ఎవరికి ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.అనంతరం మరాఠీ ప్రముఖులు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.అదేవిధంగా చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు,ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయింపునకు హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యేగా విజయం సాధించడం మన అదృష్టమని వారు వెల్లడించారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసే ఏకైక నాయకుడు షాజహాన్ బాషా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారి,నాగూర్ వలి,జోళపాలెం దేవేంద్ర (చిన్ని),చీకలబైలు సర్పంచ్ మేకల విజయ మోహన్,పూలకుంట్ల హరిబాబు, బాలు, మరాఠ కుల బాంధవులు పాల్గొన్నారు.

## నెలరోజుల్లోనే హామీలు సాకారం చేస్తున్న సీఎం చంద్రబాబు

### పెంచిన మొత్తంతో కలిపి పింఛన్లు పంపిణీ



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపే అమలు చేసి చూపిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని టిడిపి భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం పులివెందుల నియోజవర్గం కాంబల్లె గ్రామంలో లబ్దిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీని ప్రారంభించిన శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి చరిత్రలో గుర్తుండిపోయే దినం అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు చిరునవ్వులు చిందించడానికి చర్యలు చేపట్టామన్నారు ప్రత్తిపాటి. సుమారు రూ.4,200 కోట్లతో పేదలకు పింఛన్ల అందిస్తున్న శుభతరుణాన ఎవరి ముఖం చూసినా ఆనందం, నవ్వులే కనిపిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లతో ముందుకు పోవడం, పేదవాడి కళ్లల్లో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్, మండల కేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రధాన కూడలి వద్ద మండలానికి చెందిన టిడిపి నాయకులు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. పింఛన్ల పంపిణీ అనంతరం కార్యక్రమం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు నారా. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ముఖ్యమంత్రి అయిన తర్వాత పింఛన్ల మంజూరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.1000 చొప్పున వరుసగా కలుపుకొని జూలై మాసానికి గాను రూ.7000లు అందించడం సంతోషదాయకమన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని మొట్టమొదటిసారిగా నెరవేర్చడం జరిగిందని చెప్పిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తాడు అన్న భావన నమ్మకం కలిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి నినాదాలు సరైనవన్నారు. ఆంధ్రప్రదేశ్లోని మహిళలందరూ ఏకతాటిగా తెలుగుదేశం పార్టీ వైపు ప్రయాణం సాగించినందున రాష్ట్రంలో సుస్థిర పరిపాలన ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమర. వెంకట నరసయ్య, అడ్వకేట్ గాదె.ఆదినారాయణరావు మోదుగల .నరసింహులు, పామూరు. సుబ్రహ్మణ్యం, మామిళ్ళ. ఈశ్వరయ్య, ఓబులేని. సుబ్బమ్మ, మోదుగుల. పెంచలయ్య, సుంగులూరి. వెంకటరమణ, అడ్వకేట్ భవనసి రామదాసు, పసుపులేటి. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వితంతు వికలాంగుల పెన్షన్ల పంపిణీ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పెన్షన్ల పండుగ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వృద్ధ వితంతు వికలాంగుల పెన్షన్ లు 1వ తేదీ సచివాలయ ఉద్యోగులు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా పెన్షన్ దారులు ఆనందం తెలియజేస్తు గత ప్రభుత్వం కన్నా ఇప్పుడు ఎక్కువ మొత్తంలో పెన్షన్లు వస్తున్నందున మా నెల మొత్తం సజావుగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వన్నూరు శ్రీనివాసులు వన్నూరు చంటి డి.రామాంజనేయులు కాలింగిరి అనిల్ కుమార్ గుల సోమేశ్వర్ పసుపులేటి సంజివు, తదితరులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నుండి మీ పిల్లలను కాపాడుకోండి

## చాపాడు వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి



చాపాడు మేజర్‌న్యూస్ : అతిసార వ్యాధులనుండి తమ పిల్లలను కాపాడుకోవాలని చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి,నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ కావ్య మాధురిలు ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, నక్కలదిన్నె ఆసుపత్రులలో స్టాప్ డయేరియా అనే కార్యక్రమంను జులై ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీవాణి, కావ్య మాధురి మాట్లాడుతూ మీ బిడ్డలకు ఒక రోజులో మూడు లేదా నాలుగు అంతకంటే ఎక్కువ సార్లు పలుచగా విరోచనాలు అయితే దాన్ని అతిసార అంటారని, అందువలన విటమిన్ “ఏ “ సిరప్ త్రాగించి, స్వచ్ఛమైన తాగునీటిని ఉపయోగించాలని. భోజనానికి ముందు, మరుగు దొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, తల్లి పాలు మాత్రమే ఇవ్వడం మరియు అనుబంధ ఆహారం, రోటా వైరస్ మరియు తట్టుటీకాలు వేయించాలన్నారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రతను గురించి తెలియజేశారు. ఎల్లప్పుడూ మరుగుదొడ్డిని ఉపయోగించాలి, మొదటి ఆరు నెలలు తప్పని సరిగా తల్లి పాలు తాగించాలన్నారు. డయేరియా వ్యాధి ఉన్నప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల చికిత్స తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం శరీరం కోల్పోయిన నీటిని మరియు ఖనిజాలను తిరిగి నింపుతుందని, జింక్ మాత్రలు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుందని డాక్టర్ శ్రీవాణి డాక్టర్ కావ్య మాధురిలు పేర్కొన్నారు. 5 సంవత్సరాల పిల్లలు ప్రతిది వాంతికి చేసుకుంటూ, అనారోగ్యానికి గురి అవుతూ ఉంటే, ఆసక్తి లేకుండా ఉంటే లేదా అపాస్మరక స్థితి, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండడం, మూర్ఛలు, పిట్స్ రావడం లాంటివి,వచ్చినప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసికొని రావాలన్నారు, వెంటనే చికిత్స అందిస్తే ప్రాణాపాయం ఉండదని తెలిపారు.అలాగే స్టాప్ డయేరియాకు సంబందించి “ ఓఆర్ఎస్ %డ% జింక్ కార్నర్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం .రాఘవయ్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, ఫార్మసీ అధికారి జి.సుభాషిణి, యుడిసి లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, స్టాఫ్ నర్స్ సావిత్రి సిబ్బంది నరేష్, కళావతి, మండల ప్రజల పాల్గొన్నారు.

# దోమల నివారణ కొరకు ఏ.సి.యం. పిచికారీ

## సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూచుపల్లె లో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ ముందుస్తు జాగ్రత్త చర్యలుగా బూచుపల్లె లో జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో సి.హెచ్.ఓ. సోమేశ్వర,ఆరోగ్య కార్యకర్త మంజుల ఆశా కార్యకర్తల గంగా గౌరీ, సునీత పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని 32వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఇంచార్జ్ గంగారపు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుని స్పష్టం చేశారు. అనంతరం గంగారపు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ పెంచిన పెన్షన్ రూ.4 వేలు,అందుకు అదనంగా రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7 వేలను లబ్ధిదారులకు అందజేసి దేశచరిత్రలో సీఎం చంద్రబాబు సరికొత్త అధ్యాయాని లిఖించారన్నారు.అటు రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు,ఇక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జహాలు సంక్షేమ పాలన అందిస్తారని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరి ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ ప్రమీల,తహసిల్దార్ రమాదేవి మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఐసి లో నూతన నియామకాలు తక్షణం చేపట్టాలి

## యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి



కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఎల్ఐసిలో దేశవ్యాప్తంగా 2,700 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని లిఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అలవలపాటి రఘునాథరెడ్డిలి డిమాండ్ చేశారు చేశారు. స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట జరిగిన లినిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ పని భారం ఉందని, పాలసీ సేవల్ని మరింత సంతృప్తికర స్థాయిలో అందించేందుకు నూతన నియామకాల అవసరం ఉందని ఒకవైపు అంగీకరిస్తూనే, ఇంతవరకు యాజమాన్యం ఆ దిశలో అడుగులు వేయకపోవడం బాధాకరమని అన్నారు. అధికారుల స్థాయిలో క్రమం తప్పకుండా రిక్రూట్మెంట్ జరుగుతోందని ఆయన గుర్తు చేశారు. మరి 3,4 తరగతుల సిబ్బంది నియామకాల్లో ఈ నిర్లిప్తత, వివక్షత దేనికని ఆయన ప్రశ్నించారు. అలాగే, 80 శాతం సిబ్బంది సభ్యులుగా ఉన్న తమ యూనియన్ ‘ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్’ తక్షణం అధికారిక గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు లిసీనియర్ డివిజనల్ మేనేజర్ జికెఆర్‌వి రవికుమార్ కు మెమోరాండం సమర్పించామని, దీనినే ఎల్ఐసి చైర్ పర్సన్‌కి కూడా పంపుతున్నట్లు రఘునాథరెడ్డి వెల్లడించారు. అంతకుముందు, యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా లిడివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్‌లి సంఘం లిపతాకావిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆఫీస్ సేవల విభాగం మేనేజర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మహిళా కన్వీనర్ అమీనా పర్వీన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, సుధీకర్, శంకర్ రావు,వారిజాతమ్మ, రాజు, అయ్యవారు రెడ్డి, నజీర్, కుమార్, లీలాలక్ష్మి, జయచంద్ర, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ అభిమాని గుండెకు శస్త్ర చికిత్స



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ అయినా సుంకర ఇసాక్ ఆంధ్రప్రదేశ్ 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం వలన మనస్తాపం చెంది తీవ్ర అస్వస్థకు గురయ్యారు. హుటాహుటిన కడప తరలించి ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు గుండె ఆపరేషన్ చేయాలని తెలిపారు. అనంతరం నెల్లూరు కిమ్స్ ఆస్పత్రిలో గుండెకు ఆపరేషన్ చేయడం జరిగింది. ఇతనికి కాంగ్రెస్ పార్టీ అన్న అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే చాలా అభిమానం. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టడం జరిగింది. ప్రస్తుత ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇసాక్ కొనసాగుతున్నారు. గతంలో ఈయన మండల కో ఆప్షన్ మెంబర్ గా పనిచేశారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



తొండూరు మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా వెలుగొదుతున్న తొండూరు మండలం లోని కృష్ణంగారిపల్లె గ్రామంలో సమీపంలో వెలిసిన కట్ట కింద గంగమ్మతల్లిని దర్శించుకునేందుకు సోమవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ తల్లికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుని చల్లగా చూడమ్మా అని వేడుకున్నారు.ఈ ప్రాంత ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు రావడంతో సందడి నెలకొంది. కొందరు వాహనాలకు పూజలు చేయించారు. మరికొందరు అమ్మవారికి చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు.

# అతిసార వ్యాధిపై అవగాహన ర్యాలీ



తొండూరు మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ కార్యక్రమం ఆరిఫుల్లా గారి ఆధ్వర్యంలో ప్రజలు ఆరోగ్య సిబ్బంది తో కలిసి అతిసార వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరం లోపు పిల్లలు అతిసార వ్యాధి ద్వారా మరణాలు లేకుండా చేయాలంటే పుట్టిన గంటలోపు నుండే ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని., అలాగే ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని ,వ్యాధినిరోధక టీకాలు మీసిల్స్,రూబెల్ల వ్యాక్సిన్ 10 నెలల వయసు నుండి ప్రతి ఆరునెలలు ఒక సారి విటమిన్ ఏ ద్రవం ఇప్పించాలని తెలిపారు. తల్లులు కుటుంబ సభ్యులు చేతుల శుభ్రత ,మరుగుదొడ్ల వాడకం,రక్షిత మంచినీరు వాడుట,పరిసరాలు ఉంచుకొనుట ద్వారా విరేచనాలు వచ్చిన తరువాత ఓ ఆర్ ఎస్ ద్రవం వాడుట, మరియు జింక్ మాత్రలు 14 వాడుట వలన విరోచలను నయం చేయవచ్చుని, ప్రమాద కర పరిస్థితుల్లో ఉన్న పాలు త్రాగకపోవడం. మగతగా లేదా అపస్మారక స్థితిలో ఉండుట రక్తపు విరేచాలు ,నిర్జలీకరణ .అధిక జ్వరం మరియు శరీరం చల్ల బడిపోవడం లాంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి సొంత వైద్యము చేయరాదని తెలిపారు ..కావున సిబ్బంది ఈ నెల రోజులు వారి వారి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందభాష్పాలు



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలో ని పుల్లూరు పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పుల్లూరు పంచాయతీలోని టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మరియు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా.సుధాకర్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పంచాయతీలోని కంచన్దారులకు పెన్షన్దారులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటకి కట్టుబడిన వ్యక్తి అని ఇచ్చిన మాట ప్రకారమే వృద్ధులకు వితంతువులకు 7000 రూపాయలు అదేవిధంగా దివ్యాంగులకి 6000 రూపాయలు పెన్షన్ ఇచ్చారని గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందని మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఒక చంద్రబాబుకే సాధ్యమని లబ్ధిదారుల ఇంటికే నేరుగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వారు కొనియాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ మే జూన్ నెలలకి సంబంధించిన 3000 రూపాయలు మొత్తం కలిపి 7 వేల రూపాయలను అందిస్తున్నారని లబ్ధిదారులకు వారు వివరించారు చంద్రబాబు నాయుడు మాట ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మాట తప్పరని లబ్ధిదారులకు వారు తెలియజేశారు చంద్రబాబు నాయుడు ఎలక్షన్ కు ముందు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు చేశారని అలాగే వికలాంగులకు దివ్యాంగులకు 6000 రూపాయలు చేశారని వారికి తెలియజేశారు 7వేల రూపాయలు ఇస్తారని ఎవరు ఊహించలేదన్నారు మొత్తం అరవింద్ లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఎందుకు రాష్ట్ర ప్రజలందరి తరపున సీఎం చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇరగంరెడ్డి.ప్రతాప్ రెడ్డి నంద్యాల.సుబ్బయ్య యాదవ్ ఇరగంరెడ్డి.ప్రసాద్ రెడ్డి నంద్యాల.రవి జన్నవరం.శివారెడ్డి గోవింద్.సుబ్బయ్య మిట్ట.హరి రెడ్డి శివారెడ్డి కమ్మ.నరసింహులు మీసాల.విజయ్ మోహన్ కమలాపురం. పరుక్ అహ్మద్ పల్లె.గంగాధర్ పల్లె.గంగులయ్య సమీ మీసాల.విశ్వేశ్వర రావు బాబు నాగేంద్ర చిన్న వెంకటసుబ్బయ్య రమేష్ సుధాకర్ రాజు చిన్న పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు మాటిచ్చాడు పెన్షన్ పంపించాడు

### శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



వల్లూరు మేజర్‌న్యూస్ : అవ్వ తాత ఇంటికె వస్తున్నా చంద్రన్న పెన్షన్ పంపించాడు అంటూ కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, వల్లూరు మండలంలో ఇంటింటికి వెళ్లి.. అధికారులతో కలిసి పెన్షన్ పంచిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పిన మారని తీరు వైసీపీది, మాట చెబితే నిలబెట్టుకుందేది చంద్రబాబు తీరు, ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా నేల కాకముందే అవ్వ తాత అంటూ, ఇంటికి వెళ్లి ఒకేసారి 3000 నుంచి 4000 వరకు పెన్షన్ పెంచి చెప్పిన మాట ప్రకారం మూడు నెలలకు నెలకు ?1000 చొప్పున చంద్రబాబు పంపించాడు అంటూ 7000 రూపాయలుఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి ప్రమాదకరం సిడిపిఓ రాజేశ్వరి



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం దేశంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో మరణానికి ప్రధాన కారణం అతిసార వ్యాదేనని చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి స్పష్టం చేశారు. సోమవారం చిట్వేల్ మండలం సంగాదేవి పల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి స్కూల్ పరిసరాలను బ్లీచింగ్ పిచికారి చేస్తూ శుభ్రం చేశారు. అలాగే అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లలకు చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో చేసి చూపించారు. అనంతరం గ్రామంలోని గర్భవతులు, బాలింతలకు, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పాలు పంపిణీ చేశారు. తధనంతరం గ్రామ మహిళలు, పిల్లలు ,పెద్దలతో అతిసార వ్యాధి లక్షణాలు, నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్వరి మాట్లాడుతూ అతిసార వ్యాధి మామూలుగా వైరస్ వల్ల వ్యాప్తిస్తుందని, రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో రోటా వైరస్ అనే వైరస్ ద్వారా ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ప్రధానంగా వాంతులు, విరోచనాలు, జిగట విరోచనాలు, జ్వరం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ను సంప్రదించి విరోచనం పరీక్ష లాంటివి చేసుకోవాలన్నారు. సురక్షిత నీరు త్రాగడం, పరిశుభ్రత పాటించడం వల్ల అతిసార వ్యాధిని అరికట్టగలమని తెలిపారు. ఇండ్లలో మహిళలు వంట చేసేటప్పుడు, అన్నం తినేటప్పుడు , మలవిసర్జన చేసిన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. వాతావరణంలో మార్పుల వల్ల సీజనల్గా వచ్చే ఇలాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం అతిసారా వ్యాధి వల్ల కొన్ని లక్షల మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని వాపోయారు. ప్రధానంగా పౌష్టికాహారం ద్వారా అతి సార వ్యాధిని నివారించవచ్చున్నారు.రెండు మూడు రోజుల కంటే నీళ్ల విరోచనాలు ఆగకుండా ఉంటే ఓఆర్ఎస్ లాంటి ద్రావణాన్ని తీసుకోవడమే కాకుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని అయినా ఆగని పక్షంలో డాక్టర్ని సంప్రదించాలని కోరారు. అనంతరం సంగాదేవి పల్లి హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకి స్నానం చేపించి స్కూలుకు పంపాలని తల్లులకు విన్నవించారు .అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తదనంతరం ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ విశాలాక్షి మాట్లాడుతూ తల్లులు ప్రధానంగా వంట చేసేటప్పుడు వంట సామాగ్రిపై మూతలు పెట్టటం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగాదేవిపల్లి అంగన్వాడి వర్కర్ సుబ్బులక్ష్మి. కేఎస్అగ్రహారం అంగన్వాడి వర్కర్ సుబ్బరత్న, సంగాదేవిపల్లి హెచ్ డబ్ల్యు అంగన్వాడి వర్కర్ విజయ, మరియు అంగన్వాడి హెల్పర్లు , సంగాదేవి పల్లి గ్రామ మహిళలు, పిల్లలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం కామనూరు పీహెచ్ సీ వైద్యధికారులు డాక్టర్ హనీఫ్ బాబా, డాక్టర్ శ్రీనివాస్ ని సిబ్బంది ఘనంగా సన్మానించారు. పూల దండ బొకే గులాబీ లతో శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్స్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ ఫార్మాసిస్ట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ మధు హెల్త్ అసిస్టెంట్ లు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ల సీ హె చ్ ఓ లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమదేవిని సస్పెండ్ చేయాలి



ఖాజీపేట మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ అవటం జరిగిందని వారిని కడప రిమ్స్ హాస్పటల్ కి తరలించారని భారత విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి లు పేర్కొన్నారు అనంతరం సోమవారం రోజున కడప పట్టణంలో రిమ్స్ హాస్పిటల్ కి ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ రాజశేఖర్ రెడ్డి లు చేరుకుని ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థినీలను పరామర్శించి ఈ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలపై వారు ఆరా తీశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకుడు మనోజ్జి ల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి. రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ. ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత మెండుగా ఉందని అక్కడ ఉన్నటువంటి సరైన నీరు లేకపోవడంతో ఫుడ్ పాయిజన్ అవడంతో వారిని రిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని వారు వాపోయారు కావున, వెంటనే ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలకు సరైన వైద్యం అందించాలని అలాగే అక్కడున్న ఖాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమ దేవి విద్యార్థినిలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడం చాలా అన్యాయం దుర్మార్గమని వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని , అదేవిదంగా గతంలో జిల్లా లోని ముద్ద నూరు ప్రాంతంలో కూడా ఇలాగే ఫుడ్ పాయిజన్ జరిగిందని కావున ఫుడ్ పాయిజన్ లు ఎక్కడా కూడా మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు , ఇలాంటివి జరగకుండా విద్య శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఖాజీపేట మండలంలో వైద్య సిబ్బంది అక్కడ ఉన్న పాఠశాలలో ఎటువంటి మెడికల్ క్యాంపెన్ పేట్టకపోవటం లో లోపం ఉంది, కాబట్టి జిల్లా విద్య శాఖ అధికారాలు సిబ్బంది పై దుష్టి పెట్టాలన్నారు , లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు సురేందర్ రెడ్డి టిడిపి కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని చిట్లూరు గ్రామం ముసల్ రెడ్డి గారి పల్లెకు చెందిన టిడిపి నాయకుడు గాలివీటి సురేందర్ రెడ్డి, తమిళనాడు రాష్ట్రం ధర్మపురి వద్ద నెల కిందట రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరగడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా చిట్లూరుహరిజనవాడకు చెందిన టిడిపి కార్యకర్తలు పోశాల దర్బార్, వంగిమల్లనాగేశ్వర, లు సోమవారం తెల్లవారుజామున ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిదగ్గర ఉండగా సోమవారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి విషయం తెలుసుకొని వారి వారి ఇండ్ల వద్దకు వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈయన వెంట లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి రవి కుమార్ రెడ్డి టిడిపి నాయకులు రేకం ఆంజనేయులు రాజా లోకేష్ చిలేకంపల్లి శివా రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి,సూరం శివారెడ్డి మాజీ సర్పంచ్ వెంకటరమణ, చిన్నప్ప, మల్లి శ్రీనివాసులు మల్లెపురమణ తదితరులు పాల్గొన్నారు